



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





సంపుటి : 23 | సంచిక : 320 | ది. 20-2-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## ప్రకృతి సేద్యం తన కల : సీఎం చంద్రబాబు

- ప్రకృతి సేద్యానికి అమెరికా సంస్థల సహకారం
- దావోస్‌లో జరిగిన చర్చల్లో భాగంగా ఏపికి వచ్చిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు
- ప్రకృతి వ్యవసాయంపై రైతు సాధికార సంస్థతో కలిసి పనిచేసేందుకు త్వరలో ఒప్పందం
- సాగు, ఉత్పత్తి, సాకేంతికత, మార్కెటింగ్ వంటి అంశాల్లో సాయం







**అమరావతి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29 నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి..తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేం దుకు ప్రభుత్వ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది. మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఎపితో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు. ఈ క్రమంలో నాడు చంద్రబాబుతో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఎపికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశం అయ్యారు. దావోస్ సమావేశానికి కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్-టు-ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొంది ంచడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడను న్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని... .ఆరోగ్యంపై శ్రద్ధపెరుగుతోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని అన్నారు. ఆ దిశగా తాము రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రకృతి సేద్యం తన కల అని చెప్పిన సిఎం....రైతుల్లో చైతన్యం తెచ్చి అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం అని అన్నారు. దీనికి సహకరించాల్సిందిగా ఆ సంస్థల ప్రతినిధులను కోరారు.

## నాగబాబు కోసం బిజెపి డ్రాప్



**అమరావతి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఏపీ నుంచి రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయి-రెడ్డి రాజీనామా ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పదవులను సైతం వదులుకున్నారు. మరో మూడున్నర ఏళ్ల రాజ్యసభ పదవికి సైతం రాజీనామా చేశారు. అయితే ఆయన రాజీనామాతో ఏపీ నుంచి ఒక రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. కచ్చితంగా ఈ రాజ్యసభ సీటు కూటమికి దక్కుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉండడంతో.. కూటమికి, ప్రధానంగా తెలుగుదేశం పార్టీ ఈ సీటు కైవసం చేసుకునే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు ఈ పదవి తమ పార్టీకి కావాలని.. మూడు పార్టీల నేతలు కోరుకుంటున్నారు. అయితే ఈసారి జనసేనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది.అప్పట్లో తప్పుకున్న జనసేన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్యలు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందులో మస్తాన్ రావు తో పాటు మోపిదేవి వెంకటరమణ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆర్ కృష్ణయ్య బిజెపికి మద్దతు ప్రకటించారు. దీంతో ఖాళీ అయిన మూడు స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. అయితే తొలుత కూటమిలోని మూడు పార్టీలు మూడు పదవులను సర్దుకుంటాయని అంతా భావించారు. కానీ తెలుగుదేశం పార్టీ రెండు రాజ్యసభ సీట్లు దక్కించుకోగా.. బిజెపి ఒకటి తీసుకుంది. జనసేనకు చాన్స్ లేకుండా పోయింది. టిడిపి నుంచి బీదా మస్తాన్ రావు తో పాటు సానా సతీష్ కు పదవి దక్కింది. బిజెపి నుంచి ఆర్ కృష్ణయ్య తిరిగి ఎన్నికయ్యారు. అయితే చివరి వరకు జనసేన నేత, మెగా బ్రదర్ నాగబాబు పేరు ప్రముఖంగా వినిపించింది. కానీ జనసేనకు చాన్స్ లేకుండా పోయింది.చివరి నిమిషంలో ఛాన్స్ మిస్ అయితే సమీకరణలో భాగంగా నాగబాబుకు అవకాశం లేకుండా పోయిందని.. ఆయనను ఏపీ క్యాబినెట్లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాగబాబుకు చాన్స్ ఇచ్చి.. తరువాత క్యాబినెట్ లోకి తీసుకుంటారని అంతా భావించారు. కానీ ఇప్పుడు పూర్తిగా సీన్ మారిపోయింది. నాగబాబుకు రాజ్యసభకు పంపిస్తారని తెలుస్తోంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో నాగబాబు రాజ్యసభకు పంపి.. ఏపీలో మరో బిజెపి నేతకు మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం ప్రారంభం అయింది.

**నాగబాబు కోరిక అదే..** వాస్తవానికి ఏపీ మంత్రి కంటే రాజ్యసభకు వెళ్లాలన్నది నాగబాబు అభిప్రాయం. తొలినుంచి పెద్దల సభకు వెళ్లాలని నాగబాబు భావిస్తున్నారు. అయితే ఇప్పుడు ఏపీ బీజేపీలో మరొకరికి మంత్రి పదవి ఖాయం అయినట్లు ప్రచారం నడుస్తోంది. ఈ ఎన్నికల్లో బిజెపి 8 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన సత్య కుమార్ యాదవ్ మంత్రి అయ్యారు. అయితే మంత్రివర్గంలో ఒక పదవి ఖాళీగా ఉంది. నాగబాబు కోసమే ఆ పదవి అంటూ ఇప్పటివరకు అంతా భావించారు. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని బిజెపి నేతతో భర్తీ చేస్తారని అనుకున్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్ర మంత్రివర్గంలో ఉంటారనుకున్న నాగబాబు.. రాజ్యసభకు వెళితే.. రాష్ట్ర మంత్రిగా బిజెపి నేతకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మొత్తానికి అయితే నాగబాబు కోసం బిజెపి డ్రాప్ అయ్యిందన్నమాట.

## డిస్కంల నష్టాలు రూ.67,276 కోట్లు

- వీటిలో టీజీఎస్పీడీసీఎల్ నష్టాలు రూ.47,239.15 కోట్లు
- టీజీఎన్పీడీసీఎల్‌వి రూ.20,036.92 కోట్లు
- విద్యుత్ కొనుగోళ్లకు అధిక వ్యయం చేయడమే కారణం
- ఈఆర్సీకి నివేదించిన దక్షిణ, ఉత్తర తెలంగాణ డిస్కంలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు ఆర్థిక సంక్షోభం అంచున కొట్టుమిట్టాడుతున్నాయి. ఏటేటా పేరుకుపోతున్న నష్టాలు కొండలాగా పెరిగి చివరకు డిస్కంలను దివాళా పట్టించేలా మారాయి. ఉత్తర/దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్ / టీజీఎస్పీడీసీ ఎల్)లు రాష్ట్రంలో విద్యుత్ సరఫరా చేస్తున్నాయి. ఏటేటా పెరిగిపోతున్న రెండు డిస్కంల ఆర్థిక నష్టాలు 2023%-%24 నాటికి రూ.67,276.07 కోట్లకు ఎగబాకాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ)కి ఇటీవల రెండు డిస్కంలు సమర్పించిన 2025%-%26కి సంబంధించిన డిస్ట్రిబ్యూ షన్ బిజినెస్, వీలింగ్ టారిఫ్ ప్రతిపాదనలపై విద్యుత్ రంగ నిపుణుడు ఎం.వేణుగోపాల్ రావు లేవనెత్తిన పలు అభ్యంతరాలకు వివరణ ఇస్తూ ఈ వివరాలు వెల్లడించాయి.

**నష్టాల్లో దక్షిణ తెలంగాణ డిస్కం టాప్..** దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి ఐదు జిల్లాల్లో వినియోగదారులకు విద్యు త్ సరఫరా చేసే టీజీఎస్పీడీసీఎల్ 2023%-%24లో రూ.4,909. 53 కోట్ల నష్టాలను మూటగట్టుకోగా సంస్థ మొత్తం నష్టాలు రూ.47,239.15 కోట్లకు ఎగబాకాయి. ఇక ఉత్తర తెలంగాణలోని ఐదు ఉమ్మడి జిల్లాల్లో విద్యుత్ సరఫరా చేసే టీజీఎన్పీడీసీఎల్ 2023%-%24లో రూ.1441.18 కోట్ల నష్టాల ను చవిచూడగా మొత్తం రూ.20,036.92 కోట్లకు పెరిగిపో యాయి. అంటే, రెండు డిస్కంలు కలిపి 2023%-%24లో రూ.6350.71 కోట్ల నష్టాలను మూటగట్టుకున్నట్టు ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఏటేటా నష్టాలు ఇదే తీరులో కొనసాగితే మరో ఐదారేళ్లలో నష్టాల మొత్తం రూ.లక్ష కోట్లకు చేరే సూచనలు కనిపిస్తున్నాయి.

## వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తాం: కేసీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజల కోసం పోరాటాలు చేయాలని భారాస అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన భారాస విస్తృత స్థాయి కార్యకవర్గ సమావేశం జరిగింది. పార్టీ రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ అంశాలపై చర్చించారు. పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానంపై కేసీఆర్ మాట్లాడారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. "భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి."ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి" అని కేసీఆర్ సూచించారు.

## చంద్రబాబు నీ పోలీస్ సెక్యూరిటీ తగ్గించేస్తా.. : మాజీ సీఎం జగన్ హెచ్చరిక



**గుంటూరు,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** గుంటూరు మిర్చియార్డులో మాజీ ముఖ్యమంత్రి జగన్ రైతులను పరామర్శించారు. అయితే మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న తనకు సరైన సెక్యూరిటీ ఇవ్వలేదని ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ సీఎం జగన్ ఫైర్ అయ్యారు. గుంటూరు మిర్చియార్డులో రైతులను పరామర్శించేందుకు వెళ్లిన తనకు సెక్యూరిటీ ఇవ్వకపోవడంపై జగన్ మండిపడ్డారు. ఎళ్లకాలం టీడీపీ కూటమి అధికారంలో ఉండదని, తాము అధికారంలోకి వచ్చాక చంద్రబాబు సెక్యూరిటీ తగ్గించేస్తానని హెచ్చరించారు. మిర్చిరైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని జగన్ ఆరోపించారు. గుంటూరు మిర్చియార్డులో రైతులతో మాట్లాడిన జగన్.. అనేక విషయాలపై వైసీపీ ప్రభుత్వానికి కూటమి సర్కారుకు మధ్య తేడాను వివరించారు. గుంటూరు మిర్చియార్డులో మాజీ ముఖ్యమంత్రి జగన్ రైతులను పరామర్శించారు. అయితే మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న తనకు సరైన సెక్యూరిటీ ఇవ్వలేదని ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. తన పర్యటనలో పోలీసులు ఎక్కడా కనిపించలేదని, భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించిందని, ప్రభుత్వం కావాలనే తన సెక్యూరిటీపై నిర్లక్ష్యం చేస్తోందని మాజీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతుల సమస్యలను పట్టించుకోని చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సివుంటుందని కూడా హెచ్చరించారు. జగన్ పర్యటనతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది.

**కాగా, రైతు సమస్యలపై మాజీ సీఎం జగన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు..** తమ ప్రభుత్వంలో క్వింటా మిర్చికి రూ.21 వేల నుంచి రూ.27 వేల ధర పలికేదని గుర్తు చేశారు. కేవలం ఏడాది సమయంలోనే ధర సగానికి సగం పడిపోయిందని, ప్రస్తుతం క్వింటా మిర్చికి రూ.12 వేలు మాత్రమే పలుకుతోందని చెప్పారు. మరోవైపు పంట దిగుబడి తగ్గిపోవడం, సాగు వ్యయం పెరిగిపోవడం వల్ల రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్బీకే విధానం ద్వారా రైతులకు మెరుగైన సౌకర్యాలు అందజేశామని, ప్రస్తుతం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేయడం వల్ల దళారులు పెరిగిపోయారని ఆరోపించారు. ఎరువులు, విత్తనాలను బ్లాక్ చేస్తున్నారని, ప్రైవేటు వ్యాపారులు రైతులను దోచుకుంటున్నారని, ప్రభుత్వం రైతుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి, సచివాలయానికి దగ్గరలోనే మిర్చియార్డు ఉన్నా రైతుల సమస్యలను ఇబ్బందులను చూడటానికి రాలేదని నిష్టూరమాడారు.

**రైతు సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలని కోరారు..** ఎన్నికల్లో హామీ ఇచ్చిన పెట్టుబడి సాయం రూ.20 వేలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా, మాజీ ముఖ్యమంత్రి జగన్ వరుస పర్యటనలు వైసీపీలో నూతన ఉత్సాహాన్ని తెస్తున్నాయి. నిన్న విజయవాడ, ఈ రోజు గుంటూరుల్లో జగన్ పర్యటించారు. జగన్ వస్తున్నారని తెలిసి గుంటూరు మిర్చియార్డుకు వేలాదిగా ఆయన అభిమానులు తరలివచ్చారు. దాదాపు తొమ్మిది నెలలు తర్వాత జగన్ సమస్యలపై పోరాటానికి ప్రజల్లోకి రావడం, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో తరలిరావడం ప్రభుత్వం కూడా అలర్ట్ అయింది. మిర్చి రైతుల సమస్యలపై కేంద్రంతో చర్చించేందుకు నిర్ణయించిందని సమాచారం.

## ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా... నేడు మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్న ఉత్కంఠకు బీజేపీ హైకమాండ్ తెరదించింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా పేరును ఖరారు చేశారు. రేఖా గుప్తా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రేఖా గుప్తా గతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు. కాగా, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మ సీఎం రేసులో ముందున్నారంటూ వార్తలు వినిపించాయి. అయితే, అనూహ్య రీతిలో బీజేపీ అధిష్ఠానం రేఖా గుప్తాను సీఎంగా ఎంపిక చేసింది. ఈ సాయంత్రం ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక, కేజ్రీవాల్ ను మట్టికరిపించడంద్వారా పెను సంచలనం సృష్టించిన పర్వేశ్ వర్మను డిప్యూటీ సీఎం పదవి వరించింది. స్పీకర్‌గా విజయేంద్ర గుప్తాను ఎంపిక చేశారు. నేడు సీఎంతో పాటు ఆరుగురు క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయి.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎన్టీటీపీఎస్

- కూలింగ్ కెనాల్ లోకి బూడిద నీరు
- అధికారుల వికృత చర్యలతో కొండపల్లి మున్సిపాలిటీ, 104 గ్రామాలకు స్తంభించిన తాగునీటి సరఫరా
- శాపంగా మారిన ఎన్టీటీపీఎస్





**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాలు పోతే మాకేంటి? మేము బాగుంటే చాలు అని స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్న ఎన్టీటీపీఎస్ అధికారులు కాసుల కోసం కక్కుర్తిపడుతున్నారు. రాత్రి వేళల్లో హై ప్రెజర్ వాటర్ ద్వారా ఆ బుడిద నీటిని ఎన్టీటీపీఎస్ మెయిన్ గేటు పక్కన కాలువ ద్వారా సెక్యూరిటీ కాలనీ మీదుగా కూలింగ్ కెనాల్ (చన్నీళ్ల కాలువ)లో కలిపేయడం నిత్యకృత్యమైంది. ఈ కెనాల్ నుంచి పంప్ హౌస్ కు పైప్ లైన్ ద్వారా వచ్చే బూడిద నీటి వల్ల ఫిల్టర్ బెడ్ లు బ్లాక్ అవుతున్నాయి. మంగళవారం రాత్రి ఇదే జరిగింది. గమనించిన ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బంది నీటి శుద్ధిని నిలిపివేశారు. దీంతో బుధవారం కొండపల్లి పట్టణంలోని లక్ష జనాభాతో పాటు ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలం, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల్లోని గ్రామాలతో పాటు ఏ.కొండూ రు మండలంలోని ప్రధాన గ్రామాలు మొత్తం 104 గ్రామాలకు సుమారు 27.09 ఎంఎల్ డబ్ల్యూ తాగునీటి సరఫరా నిలిచిపోయింది. గతంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కొన్ని రోజులపాటు శుద్ధి చేసిన నీరు కాకుండా బూడిద నీరు ప్రజలకు సరఫరా అయింది. ఏడాది కాలం నుంచి ఇదే తంతు జరుగుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు అనేక సార్లు హెచ్చరించారు. అయినా ఎన్టీటీపీఎస్ యాజమాన్యం తీరు మారలేదు. గాలి కాలుష్యంతో పాటు నీటిని కూడా కలుషితం చేసి తమ ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బూడిద నీరు కూలింగ్ కెనాల్ కలవడం ఆపితేనే పైప్ లైన్ ద్వారా పంప్ హౌస్ కు నీటిని సరఫరా చేసి నీటిని శుద్ధి చేసి సరఫరా చేయగలుగుతామని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు. బూడిద కాలువ ద్వారా నిరంతరాయంగా బూడిద నీరు కూలింగ్ కెనాల్ లో కలుస్తోంది. ఇప్పటికిప్పుడు బూడిద నీరు ఆగినా నీటిని శుద్ధి చేసి గ్రామాలకు సరఫరా చేయాలంటే రెండు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం కళ్లు తెరిచి బూడిద నీటిని కూలింగ్ కెనాల్ లో కలుపుతున్న ఎన్టీటీపీఎస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడమే కాకుండా, తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బుడమేరులో పేరుకుపోయిన తూటికాడ

● నీరు ఆగిపోయి, దోమలు విజృంబించటంతో 30 డివిజన్ దుర్గానగర్, ప్రాంత వాసుల తీవ్ర ఇబ్బందులు. ● ఆ ప్రాంత ప్రజా విజ్ఞప్తి కి తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే బోండా





**విజయవాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** బుడమేరు లో తూటికాడ పేరుకుపోయి, నిల్వ ఉండడం వల్ల, దోమ లు విపరీతంగా పెరిగినవి.తూటికాడ తొలగించాలని స్థానిక ప్రజలు, సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యు లు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు కి ఫోన్ ద్వారా తెలియపరచగా, వెంటనే ఎమ్.ఎల్.ఏ. బొండా ఉమ మలేరియా డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి, వెంటనే తూటికాడ తొలగించమని ఆదేశించారు.. అధికారులు వెంటనే స్పందించి తమ సిబ్బందితో తూటి కాడను పూర్తిగా తొలగించడం జరిగింది, ఫోన్ చేసిన వెంటనే శాసనసభ్యులు స్పందించడం పట్ల 30వ డివిజన్ బుడమేరు మధ్య కట్ట విజయ దుర్గానగర్, ప్రాంత వాసులు. సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా మేస్త్రి, బెనర్జీ, వారి సిబ్బంది, మరియు స్థానిక నాయకులు, గరిమెళ్ల చిన్నా పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులో దంత వైద్య సేవలు..

● సామాజిక బాధ్యతగా రాయితీతో సేవలందించాలి ● ఏపీ ఎన్‌జీజీవో నేతలు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్







**విజయవాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** పేదలకు మెరుగైన దంత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినం దనీయమని... వైద్య విద్యను అభ్యసించి సామాజిక బాధ్యతతో పుట్టి పెరిగిన చోటే వైద్యసేవలు అందించాలనే ఆలోచన ఆచరణలో పెట్టడం స్ఫూర్తిదాయకమని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్ అన్నారు. గుణదల పాత పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన ఐకాన్ దంతవైద్య శాలను బుధవారం ఎన్జీజీ వో నేతలు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్ ప్రారంభించారు. అనంతరం కేవీ శివారెడ్డి మాట్లాడుతూ వైద్య విద్య పూర్తయిన వెంటనే కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేయడం, వాణిజ్య వాతావరణంలో వైద్య సేవలను ఏర్పాటుచేయడం జరుగుతు న్నటువంటి పరిస్థితుల్లో తాను పుట్టి పెరిగిన ప్రదేశంలోనే వైద్యశాలను ఏర్పాటుచేసి, వైద్యసేవలు అందించాలనే ఆలోచ నను ఆచరణలో పెట్టిన డా. సీహెచ్ ప్రణీత్ నేటితరం వైద్యుల కు ఆదర్శంగా నిలుస్తారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల నివాస ప్రాంతంలో అధునాతన సౌకర్యాలతో దంత వైద్యశా లను ఏర్పాటుచేసి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురా వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి ద్యాసాగర్ మాట్లాడుతూ సామాజిక స్పృహతో ఏర్పాటుచేసిన దంత వైద్యశాలలో పేదలకు కొంతమేరకు రాయితీ కల్పించి మెరుగైన దంత వైద్య సేవలు అందించాలన్నారు. కార్పొరేట్ వైద్యశాలలో ఉద్యోగుల హెల్త్ కార్డులపై వైద్య సేవలందిం చడంలో యాజమాన్యాలు సరైన రీతితో స్పందించడం లేదని, నగదు రహిత వైద్య సేవలకై ఉద్దేశించిన హెల్త్ కార్డులు నిరుపయోగంగా మారాయన్నారు. ఉద్యోగులు ప్రతినెలా తమవంతు భాగస్వామ్యాన్ని ప్రభుత్వానికి చెల్లిస్తున్నప్పటికీ ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు చెల్లింపులు జరపడం లేదన్న సాకుతో ప్రైవేటు యాజమాన్యాలు వైద్య సేవలు అందించడంలో మొండిచేయి చూపించడం జరుగుతోందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రైవేటు ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఐకాన్ దంతవైద్యశాఖ వైద్యులు డా. సీహెచ్ ప్రణీత్ మాట్లాడుతూ వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో దంత వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేద మధ్యతరగతి వర్గాల వారికి వైద్య ఖర్చుల్లో కొంతమేరకు రాయితీ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. దంతవైద్య శాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.జగదీశ్వరరావు, కె.రంగారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, సీహెచ్ మధుసూధనరావు, నగర శాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్కే నజీరుద్దీన్, మాజీ నాయకులు జి.నారాయణరావు, జె.రాజారావు, మహిళా నాయకురాలు కె.శివలీల, స్థానికులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల పోలింగ్ లో ఆలోచించి ఓటేయాలి

● పేరా బత్తుల రాజశేఖరం ద్వారానే ఓటుకు సార్ధకత...

● మాజీ ఎంపిటిసి పితాని వేంకట రాము విజ్ఞప్తి



**కాకినాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఓటుకు సార్ధకత చేకూరేవిధంగా కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల భవిష్యత్ కు బంగారు బాట వేసే సమర్ధత,సామర్ధ్యం కలిగిన రాజశేఖరం ను శాసన మండలికి పంపించాల్సిన ఆవశ్యకత నెలకొందని తూరంగి మాజీ ఎంపీటిసి పితాని వెంకట రాము పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ నెల ఫిబ్రవరి 27 న జరుగనున్న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా సుదీర్ఘ కాలం ప్రజలతో మమేకం అయ్యి, ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన అజాత శత్రువు, పేరాబత్తుల రాజశేఖరంకు కేటాయించిన ఎన్నికల బ్యాలెట్ పత్రం లో మొదటి ప్రాధాన్యత కల్పించి ఆయన పేరుకు ఎదురుగా ఉన్న బాక్సులో కేవలం ఒకటి అంకె మాత్రమే వేసి అఖండ మైన మెజారిటీ తో శాసన మండలికి పంపించాలని కోరుతున్నారు.అత్యధిక మేధావులు,ఉన్నత విద్యావంతులు,విద్యా వేత్తలు ఓటర్లుగా ఉన్న ఈ ఎన్నికల్లో పట్టభద్రుల విధి విధానాలు,ఉపాధి, ఉద్యోగాలు అంశాల పై పోరాడి సాధించే సత్తా కల్గిన నాయకుడు పేరా బత్తుల రాజశేఖరం మాత్రమే అన్న విషయాన్ని పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి పేరా బత్తుల రాజశేఖరంకు పట్టం కట్టడడం ఎంత అయినా సమూచితంగా ఉంటుందని పితాని వెంకట రాము కోరుతున్నారు.

# పదోతరగతే ఉన్నత విద్యకు తొలి మెట్టు



**అమలాపురం,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఉన్నత చదువులకు 10వ తరగతి తొలిమెట్టని.రామన్న పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణతకు సమన్వయంతో పాటుపడాలని జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం భాష ఉపాధ్యాయులు ఎంఈఓలకు బుధవారం ఒక ప్రకటన ద్వారా సూ చించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగ తులు నిర్వహించాలని, పదవ తరగతి పరీక్షల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు. నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యా ర్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవ సరమైన స్టడీ మెటీరియల్ అందించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పరీక్షలు పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపవలసిందిగా కోరాలన్నారు.వంద రోజులు కార్యాచరణ ప్రణాళిక,నాలుగు మోడల్ ప్రశ్నపత్రాలను ప్రత్యేకంగా తయారు చేసి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయిం చాలని ఎంఈఓ లకు సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పాఠ శాలల్లో ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఎంఈఓలను ఆదేశిం చారు. వసతులు ఏర్పాటుతో పాటుగా సాయంత్రం విద్యార్థులు అలసిపోకుండా స్నాక్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉన్నత విద్యకు పదోతరగతి తొలిమెట్టని విద్యార్థినీ,విద్యార్థులలో పరీక్షలంటే ఉన్న భయాన్ని, బిడియాన్ని పోగొట్టి, వారిలో స్ఫూర్తిని నింపాలన్నారు. పదోతరగతి పరీక్షల ఉత్తీ ర్ణతలో ఆశించిన ఫలితాలు సాధించేలా విద్యార్థులను సమాయత్తం చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇంజనీరింగ్,డాక్టర్, తదితర ఉద్యోగాలకు ముందు మెట్టు పదోతరగతి ఉత్తీర్ణతేనని వీటిలో మంచి మార్కులు సాధిస్తేనే భవి ష్యత్తులో కోరుకున్న ఉన్నత విద్యను పొందుతారన్నారు. ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు వస్తాయని విద్యా ర్థులకు సూచించాలన్నారు. ప్రతివిద్యార్థి జీవితంలో పదవ తరగతి చాలా ముఖ్యమైన దశని. ఈ దశలో పరీక్షలు కీలకమని బాగా చదువుకుని మంచి మార్కులు సాధించి, మంచి కోర్సులను ఎంపిక చేసుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు కృషి, పట్టు దల,క్రమశిక్షణే విజయానికి సోపానమని పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని అదే స్ఫూర్తితో చదవాలన్నారు.కష్టపడి చదివి మంచి మా ర్కులు సాధించి ఉన్నత ఆశయాలను చేరుకోవాల న్నారు విద్యార్థుల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకోవడం తో పాటుగా పదో తరగతి పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపడమే లక్ష్యంగా ప్రతీ సబ్జెక్టులో ఉత్తమ మార్కులు పొందేలా ఉపాధ్యాయులు కృషి సల్పాలన్నారు.

# పాదగయలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

● సామాన్య భక్తులకు ప్రాధాన్యం ● జిల్లా కలెక్టర్ షాన్ మోహన్



**పిఠాపురం,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** పిఠాపురం పట్టణ పాద గయ క్షేత్రంలో ఈ నెల 26న జరిగే మహాశివరాత్రి ఏర్పాట్లపై బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి క్షేత్రానికి వచ్చి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా క్షేత్రమునకు సుమారుగా లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఈ మేరకు భక్తులు సౌకర్య దృష్ట్యా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం అత్యంత ప్రాధాన్యం కలిగిస్తున్నట్లు తెలుపుతూ నిభందనల ప్రకారమే భక్తులకు స్వామివార్ల దర్శనం కలిగిస్తామన్నారు. దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి విఐపి దర్శనం కోసం ఆలయ అధికారులు, భక్తులను ఇబ్బంది పెట్టవద్దని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఆర్డీవో ఎస్ మల్లిబాబు, దేవాదాయ శాఖ డీసీ డిఎల్వి రమేష్ బాబు, తహశీల్దార్ పి గోపాలకృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్, పట్టణ ఎస్ఐలు, క్షేత్ర కార్య నిర్వహణ అధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భాజాపా ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కాకినాడ రూరల్,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం భాజపా ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.శివాజీ జయంతి సందర్భంగా ఇంద్రపాలెం గ్రామంలో ఉన్న చత్రపతి శివాజీ కౌశ్య విగ్రహానికి భాజపా నాయకులు పూలదండలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా కార్యదర్శి కాళ్ల ధనరాజు మాట్లాడుతూ చత్రపతి శివాజీ నిస్వార్ధంగా ప్రజలను పరిపాలించారని,మచ్చ లేని వ్యక్తిత్వంతో అందరికీ ఆదర్శంగా అన్నారు. 27 ఏళ్లపాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పారని అన్నారు. భారతదేశ రాజులలో అగ్రగన్యుడైన శివాజీ ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డాడని అన్నారు. యుద్ధాలలో పవిత్ర స్థలాలను ధ్వంసం చేయక అన్ని మతాలకు అనుకూలంగా ఉండి పరమతస్తులను కూడా గౌరవించిన గొప్ప మానవతావాది ఛత్రపతి శివాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కె.గంగరాజు, జిల్లా కార్యదర్శి చోడిశెట్టి రమేష్ బాబు, జిల్లా ట్రెజరర్ పైడ రవీంద్ర, జిల్లా కార్యదర్శి గట్టి సత్యనారాయణ, ఘంటసాల గోవిందరాజులు,గౌతు చిన్న, ముసలిగంటి సురేష్, రాంబాబు,కర్రి సత్యనారాయణ రాజు,జయలక్ష్మి, పార్ధు తదితరులు పాల్గొన్నారు.

## వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో.....

# శ్రీ లింగమంతుల స్వామి ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులు








**సూర్యాపేట, ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** శ్రీ శ్రీ లింగమంతుల స్వామి గొల్ల గట్టు జాతరకు పెద్ద ఎత్తున యాదవ ప్రముఖులు అశేషంగా తరలివచ్చి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తెలంగాణ నలుమూలల నుంచి యాదవ్ సోదరులు, బంధుమిత్రులూ.. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ జానన్న అభిమానులు... వేల సంఖ్యలో పాల్గొని లింగమంతుల జాతర (గొల్లగట్టు )ర్యాలీని విజయవంతం చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీ.సీ.వై. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ , సదర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ నాయకులు సూర్యకాంతరావు, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్,యాదవ్ హక్కుల పోరాట సమితి మేకల రాములు యాదవ్, చిలకల శ్రీనివాస్ యాదవ్, అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్, యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ , సుందరయ్య యాదవ్ , బీసీ శ్యామ్ యాదవ్, , గుజ్జా సత్యం , వెంకటేష్, తదితర వివిధ సంఘాల నాయకులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# హరే రామ నామ సంకీర్తన సప్తాహ మహోత్సవాలు ముగింపు





**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముండ్లపాడు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం వద్ద హరే రామ నామ సంకీర్తన సప్తాహ మహోత్సవాలు బుధవారంతో వైభవంగా ముగిసాయి.బుధవారం సంకటహర ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం హరే రామ నామ సంకీర్తన సప్తవ మహోత్సవాలు పెనుగంచిప్రోలు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అర్చకులు పరాంకుశం సీతారామాచా ర్యులు ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. పెద్ద ఎత్తున అన్నదానం చేశారు, ముండ్లపాడు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో వేలాదిగా భక్తులు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు భరోసా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**కోడూరు, ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు భరోసా కూటమి ప్రభుత్వంతోనే సాధ్య మని కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య అన్నారు. బుధవారం కోడూరు శివారు దింటిమేరక గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ శాసనసభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొండవీటి సునీత, కోట రాంబాబు, సిద్దినేని అశోక్ నాయుడు, పూత బోయిన సాయిబాబు, కాగిత రామారావు, అప్పికట్ల వినోద్, లంకె రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెడనలో నేత్ర వైద్య శిబిరం



**పెడన,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెడన పట్టణంలో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. గుంటూరుకు చెందిన శంకర్ నేత్రాలయం వారు ఈ శిబిరంలో వైద్య సేవలు అందించనున్నారు. పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర ప్రార్ధన మందిరంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కట్టా హేమ సుందర్రావు ఆకురాతి జనార్దన్ రావు ఇక్కడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ బందారు ఆనందప్రసాద్ ప్రారంభించనున్నారు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

# పెడన లో జోగి రమేష్ పర్యటన



**పెడన,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ పెడన నియోజ వర్గం కృత్తివెన్ను మండల లోని పడతడిక గ్రామ పంచాయతీలో బుధవా రం జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొ న్నారు.జోగి రమేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గత ఏడాది జనవరి మాసంలో జోగి రమేష్ కు పెనమలూరు శాసనసభ సీటు కేటాయించారు. ఎన్నికల అనంతరం పెడన నియోజకవర్గానికి మొదటిసారిగా విచ్చేస్తున్న జోగి రమేష్ కు పెడన బంటుమిల్లి రోడ్డు సెంటర్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పెడన వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్ బళ్ళ గంగయ్య నేతృత్వంలో జోగి రమేష్ కు గజమాలవేసి సత్కరించారు. అనంతరం బండ్ల గంగయ్య నివాసానికి వెళ్లి తేనీరు సేవించారు. తర్వాత పెడన గూడూరు బంటుమిల్లి కృత్తివెన్ను మండలానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కొంతసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో గూడూరు కృత్తివెన్ను ఎంపీపీ లు సంఘా మధు కూనసాని తాతాజీ వైసిపి పార్టీ అధ్యక్షుడు బందారు మల్లి పరణం పెదబాబు కొండవీటి నాగబాబు సుజ్ఞాన మహేష్, వై దాని వెంకట్రావు మాజీ మున్సిపల్ చైర్మన్ బళ్ళ జ్యోత్స్నా రాణి మున్సిపల్ కౌన్సిలర్లు సిరివెళ్ల జయేష్, రాహితున్నిసా మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు మున్నా, వైఎస్ఆర్సిపి నాయకులు అయూబ్ ఖాన్ మాదాసు బాబురావు వన్నెంరెడ్డి మహంకాళి రావు మతిన్ ఖాన్, అబ్దుల్ రౌఫ్ రౌతుల ప్రసాద్ నల్లా నాగలక్ష్మి ఎండి ఇలియస్ సిరివెళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే.....ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్




**కృత్తివెన్ను,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామంలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బుధవారం నాడు పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణ రావు శ్రీ వల్లభనేని అనుదీప్ పాల్గొన్నారు. ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్ డీ ఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు కలిగిన గ్రాడ్యుయేట్స్ అందరు తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని,రక్షణ కల్పించాలి



**పిఠాపురం,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని,రక్షణ కల్పించాలని పిఠాపురం నియోజకవర్గ జర్నలిస్టులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్ రామచంద్రరెడ్డి కి వినతిపత్రం అందజేశారు.పార్వతీపురం మన్యం మక్కువ మండల "ప్రజాశక్తి" విలేకరి రామారావుపై ఆ మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు దాడి చేయడం,బెదిరించడం దారుణమన్నారు. మక్కువ మండలం ఏ-వెంకంపేట నుండి కాశీపట్నం వెళ్లే నూతన రహదారి వద్ద వేణుగోపాల్ నాయుడిని కలవడానికి వెళ్లిన విలేకరి రామారావుపై టిడిపి నేత బూతులు తిట్టడమే కాకుండా దాడి చేశారని ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. ఇటీవల ప్రజాశక్తి పత్రికలో 'ఎన్నికల కోడ్ అధికారులకు పట్టదా ..?' అనే శీర్షికన .. మంత్రి సంధ్యారాణి ఫ్లెక్సీలతో ఉన్న ఫోటోతో వార్త వెలువడగా కక్ష్య పెట్టుకున్న వేణుగోపాల్ నాయుడు ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ దాడికి పాల్పడ్డారన్నారు.విలేకరి రామారావు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ నిరసనకు పిఠాపురం సిఐటియు నాయకులు కుంచె చిన్న కూడా మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ....



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** 0 నుంచి 6 ఏళ్ల చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "జ్ఞానజ్యోతి "కార్యక్రమం పై పెనుగంచిప్రోలు అంగన్వాడీ కార్యకర్తలకు బుధవారం కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖల సంయుక్త నిర్వహణలో మూడు రోజులు శిక్షణ ఇస్తున్నట్లు ఎంఈవో రవీంద్ర తెలిపారు. సూపర్వైజర్ ఉషా,సువర్ణ,ప్రధానఉపాధ్యాయురా లు, కే.జలజ, పూర్ణచంద్రరావు, ప్రకాష్, ప్రైమ-ర్, 83మంది అంగన్వాడీ కార్యకర్తలు, సిఆర్పి జొన్నలగడ్డ, చిన్న గోపాల రావు,సి హెచ్,సాంబశివరావు, డీ.బాబు, ఎం,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర ఫిబ్రవరి 19(వార్తా ప్రభ)మండలంలోని అవుతపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ కుమారుడి మొదటి జన్మదిన వేడుకలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి చిరంజీవిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ, భవిష్యత్తులో, బాలకిషోరం ఎదిగి, బావి భారత పౌరుడిగా, కన్న తల్లిదండ్రులకు, దేశానికి, గొప్ప వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

**జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్ ల ఆధ్వర్యంలో...**

## శ్రీ శ్రీ జ్ఞాన మందిర్ స్కూల్ లో హిమోగ్లోబిన్ పరీక్షా శిబిరం ఏర్పాటు





జవహర్ నగర్, ఫిబ్రవరి,19:(వార్తా ప్రభ)జవహర్ నగర్ లోని శ్రీ శ్రీ జ్ఞాన మందిర్ స్కూల్ లో బుధవారం జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్ ల సంయుక్త ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు ఉచితంగా హిమోగ్లోబిన్ శాతం పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ సభ్యులు డాక్టర్ లలిత రామన్, కే.పురుషోత్తం, ప్రిన్సిపాల్ ఈ.శైలజ మాట్లాడుతూ శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ప్రారంభించిన ఈ ఉచిత పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులకు యోగ, ధ్యానము, సుదర్శన క్రియ నిర్వహిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులందరికీ రాగిజావా, పండ్లు చిరుధాన్యాలను అందజేస్తామన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం కూడా బాగుండాలనే ఉద్దేశంతో ఈరోజు రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తెలుసుకునేందుకు నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తహీనత లక్షణాలు కలిగిన విద్యార్థులకు భారత్ వికాస్ పరిషత్ ద్వారా ఉచితంగా ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందజేయడం జరిగిందని చెప్పారు. రక్తహీనతను అధిగమించడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో వారు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. తమ విద్యార్థుల కోసం శిబిరం ఏర్పాటు చేసినందుకు జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్ సంస్థలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో కో ఆర్డినేటర్ బి. నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధైర్యసాహసాలకు మారు రూపం,ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు ఛత్రపతి శివాజీ

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



కూకట్ పల్లి,ఫిబ్రవరి19(వార్తాప్రభ):హిందు ధర్మం కాపాడిన దురంధరుడు,పరాయిలకు సింహాస్వప్నం, మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 395'వ పుట్టినరోజు సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ రోడ్ నెంబర్ – 9 లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హిందూ బంధువులు శివాజీ సేన వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ జన్మదిన వేడుకల్లో వారి ఆహ్వానం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం మొఘలులను, ఎంతో మంది కరుడుగట్టిన రాజుల్ని సైతం ఎదిరించి మట్టికరిపించిన యోధుడు, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించాలని సందేశాన్నిచ్చిన దేశభక్తుడు అలాంటి గొప్ప యోధుడి అడుగు జాడల్లో మనం అంతా నడవాలని సూచించారు. శివాజీ జయంతి వేళ ఆయనలో ఉన్న విధంగా ధైర్యసాహసాలు, మంచి తనం, అన్యాయంను ఎదుర్కొనే సాహసం, ధర్మస్థాపనకు, అధర్మంను కూకటి వేళ్లతో పేకిలి వేసేందుకు అవసరమైతే ఎంతకైన పోరాడాలని ఆయన జీవితంలోని సంఘటనల ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకై మనమందరం కృషి చేద్దామని చెప్పారు. తదనంతరం స్థానిక నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు.అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కార్యదర్శి పులిగోల్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు విజయ్ , డివిజన్ నాయకులు అంకిత్, స్థానిక డివిజన్ లోని బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నేతగా ఎన్నికైన “నెలకంటి”!!

**● ఆర్.ఎఫ్.సి.ఎల్. కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఏకగ్రీవం ● ఎమ్మెల్యే సహకారంతో సమస్యలపై పోరాడుతా ● కార్మికులను చిన్నచూపు చూసే వారిపై ఇకనుంచి పోరాటమే ● ఆర్.ఎఫ్.సి.ఎల్. కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు నెలకంటి రాము**





పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)నిన్నటి వరకు సినిమా హీరోల ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకుడిగా వివిధ రూపాలలో సేవలను అందిస్తున్న నెలకంటి రాము నేడు కార్మిక నేతగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్.ఎఫ్.సి.ఎల్.) కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులుగా రాముని ఆ కంపెనీలో పని చేసే సుమారు 250 మంది కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన నెలకంటి రాము సమావేశంలో కార్మికులకు పలు హామీలు ఇచ్చారు. ఎమ్మెల్యే సహకారంతో సమస్యలపై పోరాడుతా అని, కాంట్రాక్ట్ కార్మికులను చిన్నచూపు చూసే వారిపై ఇకనుంచి పోరాటమే అని తెలిపారు. అతి త్వరలోనే పూర్తిస్థాయి కమిటీ ఎమ్మెల్యే సమక్షంలో నిర్ధారణ చేసి ప్రకటన చేస్తామని తెలిపారు. ఎలకలపల్లి మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, బూర్ల శ్రీను, కన్నూరి శంకర్, దబ్బేట మల్లేష్, ఎరుకల అంజి, రమేష్ రెడ్డి, దాతు శ్రీను, జనగామ శ్రీనాథ్, సంజీవ్ తదితరులు కాబోయే కమిటీలో కీలక పదవులను అలంకరిస్తారు అని తెలిపారు.

# మహిళల భద్రతే షీ టీం లక్ష్యం!!

**● విద్యార్థులు సెల్ ఫోన్ “ప్రాపర్”గా యూజ్ చేయాలి ● 6303923700 నెంబరుకి సమస్యలపై ఫిర్యాదు చేయండి ● స్టూడెంట్స్ ఫోకస్ లైఫ్ టార్గెట్ పైనే ఉండాలి ● గోదావరిఖని షీ టీం ఎస్సై లావణ్య**



పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని గోదావరిఖని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. స్టూడెంట్స్ ఫోకస్ లైఫ్ టార్గెట్ పైనే ఉండాలి అని సూచించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ సేవలు వినియోగించుకోవాలని, విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, ప్రతీ మహిళ, విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బందులకు గురి చేస్తే షీటీం నంబరు 6303923700కు కాల్ చేయాలని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్ “ప్రాపర్”గా యూజ్ చేయాలి అని, అనవసర లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు స్నేహలత, మౌనిక, సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# లాఠీ దెబ్బలు తిన్న ఉద్యమకారులను మరవద్దు!!

**● తెలంగాణ సాధనలో సేవలు గుర్తించి, హామీలు అమలు చేయాలి ● 25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం అందించాలి ● వచ్చే బడ్జెట్ సమావేశాల్లో జీవో ప్రకటన చేయాలి ● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్**



పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లాఠీ దెబ్బలు తిన్న ఉద్యమకారులను మరవద్దు అని రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్. ఈ మేరకు బుధవారం ఆ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉత్తరాల ద్వారా తమ డిమాండ్లను తెలియజేశారు. వివిధ డిమాండ్లతో కూడిన ఉత్తరాలను పోస్ట్ బాక్స్ లో వేసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సాధనలో రక్తం చిందించిన, చెమట కార్చిన, ఒళ్ళు హూనం చేసుకున్న సేవలు గుర్తించి, హామీలు అమలు చేయాలి అని కోరారు. 25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం అందించాలి అని, హెల్త్ కార్డులు, గృహ నిర్మాణం కోసం పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం తదితర హామీలు వచ్చే బడ్జెట్ సమావేశాల్లో జీవో ప్రకటన చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఫోరం నాయకులు బొడ్డు రవీందర్, కళావతి, రమేష్, నర్సింగ్, శంకర్, సీత, ఓదెలు, యాదగిరి, స్వామి, శ్రీనివాస్, సాయికుమార్ పాల్గొన్నారు.



# తటకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులో తెస్తాం -జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి



శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి జోనల్ లో తటకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కం చెరువు తరహాలో గంగారం,పటేల్ కుంట చెరువులను అభివృద్ధిపరిచి ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. హెచ్ఎండిఏ,జిహెచ్ఎంసి అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం పటేల్ కుంట,గంగారం చెరువులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఎం డి ఏ నిధులతో చెరువుల అభివృద్ధి, సుందరీ కరణ చర్యలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. చెరువుల విస్తీర్ణం గుర్తించి చుట్టూ పటిష్టమైన బండ్ ఏర్పాటు,లాన్, వాకింగ్ ట్రాక్,అందమైన విద్యుత్ లైట్లు,చిన్నారులకు ఆటపరికరాలనుఏర్పాటు చేస్తామన్నారు.ఇందుకు సంబంధించి సమర్థమైన ప్రణాళికలను రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు.చెరువుల సుందరీ కరణ,అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగా న్యాయపరమైన అంశాలన్నింటిని పరిష్కరించి ముందుకు సాగాలని ఆదేశించారు.మాల్స్,హాల్స్ లకు ప్రత్యామ్నాయాలుగా పచ్చదనంతో ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీ కరణ చేస్తామన్నారు.ప్రతి చెరువును పిక్నిక్ స్పాట్గా మలచి శేరిలింగంపల్లి జోన్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేలా చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు.వీటి పర్యవేక్షణ పై ఏర్పాటు చేసిన అధికారులు విలువైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా విజిలెన్స్ పెట్టాలని, చెరువుల పరిసరాలలో నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేయకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి,వైద్యాధికారి డాక్టర్ రవి,డిఈ దుర్గాప్రసాద్,ఇరిగేషన్ డీ ఈ నళిని,హెచ్ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.

# జై మాతాదీ ఫౌండర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతోత్సవం



శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ):గచ్చిబౌలి,కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిఖ్ నగర్ చౌరస్తా,హైటెక్ సిటీ,జైమాతాదీ'ఫౌండర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి నిర్వహించారు.ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఆయనతోపాటు కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడు చందు మరియు స్థానిక యువకులతో కలిసి పాల్గొని, ఛత్రపతి మహరాజ్ విగ్రహానికి పాలాభిషేకం,పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరాఠా యోధుడు,ఛత్రపతి శివాజీ మహరాజ్ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం 390కి పైగా శత్రు రాజ్యాల రాజులతో యుద్ధాలు చేసి గెలుపు తప్ప ఓటమి ఎరుగని వీరుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## ఛత్రపతి శివాజీ వీర యోధుడు!!

**● అచంచలమైన ధైర్యం, వ్యూహాత్మక నేత**
**● శివాజీ పోరాట పటిమ భారతీయులకు స్ఫూర్తి**
**● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 19 (వార్తాప్రభ ప్రతినిధి)ఛత్రపతి శివాజీ వీర యోధుడు అని కొనియాడారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ మేరకు బుధవారం గోదావరిఖని జీఎం కార్యాలయం వద్ద ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివాజీ సేవలను కొనియాడారు. ఛత్రపతి శివాజీ అచంచలమైన ధైర్యం, వ్యూహాత్మక నేత అని ప్రశంసించారు. శివాజీ పోరాట పటిమ భారతీయులకు స్ఫూర్తి అని అన్నారు. యువత చెడు మార్గంలో కాకుండా సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అన్నారు. ఈ వేడుకలలో ఆరెకుల సంక్షేమ సంఘం బాధ్యులు సమ్మారావ్, చంద్రమోహన్, లింగారావు, వీరన్న, రాజేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## తాను నమ్మిన ధర్మాన్ని పాటిస్తూనే ఇతర మతాల పట్ల లౌకికతత్వాన్ని చాటిన మహారాజు ఛత్రపతి శివాజీ



పేట్ బషీరాబాద్ ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ 395వ జయంతి కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తాను నమ్మిన ధర్మాన్ని ప్రేమిస్తూనే ఇతర మతాల పట్ల లౌకిక తత్వాన్ని చాటుతూ మొగలులపై వీర పరాక్రమాన్ని చాటిన గొప్ప పరాక్రమవంతుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు.

## ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ 2025" లో సత్తాచాటిన చిన్నారులు.

**మార్షల్ ఆర్ట్స్ లో అద్భుత ప్రతిభ కనపరిచిన తేజశ్రీ, ఖుషీ శర్మలను అభినందించిన ఎమ్మెల్యే**



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) : జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్ విభాగం నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన బ్రిలియంట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ స్టూడెంట్ “చిన్నారి తేజశ్రీ, ఖుషీ శర్మ” లు ఇటీవల బిర్లా ప్లానిటోరియం నందు కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025” అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుధవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025” అవార్డు గ్రహీత చిన్నారి తేజశ్రీ, ఖుషీ శర్మలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారి తేజశ్రీ ని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఉత్తమ ప్రతిభతో మరిన్ని అవార్డులు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరును తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, కుత్బుల్లాపూర్ కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ప్రెసిడెంట్ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మెంబర్, సి 2 తెలంగాణ జర్నలిస్ట్ దుర్గారావు, టి యుడబ్ల్యూజే, ఐజేయు ప్రెస్ క్లబ్ మెంబర్, విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ,బీఆర్ఎస్, కాంగ్రెస్ లోకి చేరికలు

**-కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో జాయినింగ్స్**

ఆదిలాబాద్ ఫిబ్రవరి 19 (వార్తాప్రభ).వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించాలని అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయం, ప్రజాసేవా భవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పార్టీ సీనియర్ నాయకులు లోక ప్రవీణ్‌రెడ్డి,బూర్ల శంకరయ్య, సాయబ్‌రావు ఆధ్వర్యంలో బీజేపీ నుండి రామాగౌడ్,విఠల్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, సాగర్ గౌడ్, వేణుగోపాల్,ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఎడిటోరియల్

## రెండు బాంబులు.. ఒకటి తుస్సు.. మరొకటి బ్లాస్ట్!

బాంబులు ఎన్నో రకాలు.. అయితే పొలిటికల్ బాంబులు కోసం ఎవరూ విని ఉండరు. ఏపీలో మాత్రం ట్రూత్ బాంబులు, పొలిటికల్ బాంబులు ఈ మధ్య పేల్చుతున్నారు. కొన్ని భారీ సౌండ్ చేస్తుంటే.. మరికొన్ని తుస్సుమంటున్నాయి. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టుపై ట్రూత్ బాంబ్ పేల్చుతామని నిన్న వైసీపీ టైమ్ చెప్పింది. రాత్రి 7 గంటలకు టైమ్ బాంబులా ట్రూత్ బాంబు పేల్చి రాష్ట్ర రాజకీయాలను షేక్ చేస్తామని ప్రకటించింది. అయితే అదే టైమ్ కు టీడీపీ ఆటం బాంబు పేల్చింది. దీంతో రెండు పార్టీల పేల్చిన పొలిటికల్ బాంబులు ఏపీలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ సోషల్ మీడియా ముందుగా ఈ ట్రూత్ బాంబులు, టైమ్ బాంబుల కల్చర్ తీసుకువచ్చింది. గత ఏడాది అక్టోబరు 23న టీడీపీ తన సోషల్ మీడియాలో ఒక పోస్టు చేసింది. "రేపు మధ్యాహ్నం 12 గంటలకు బిగ్ ఎక్స్ పోజ్ కమింగ్ ఆన్ 24 అక్టోబర్ 12 పీఎం" అప్పట్లో టీడీపీ సోషల్ మీడియాలో చేసిన పోస్టు వైరల్ అయింది. దీనికి పోటీగా వైసీపీ కూడా అదే సమయంలో బ్లాస్టింగ్ న్యూస్ రిలీజ్ చేస్తామని చెప్పింది. ఇలా రెండు పార్టీలు పోటాపోటీగా చేసిన పోస్టులు అప్పట్లో వైరల్ అయ్యాయి. అయితే అప్పట్లో రెండు పార్టీలు రివీల్ చేస్తామన్న సెన్సేషన్ మాత్రం పెద్దగా ఆకట్టుకోలేదు. మాజీ సీఎం జగన్ వేసిన దావాపై ఆయన తల్లి విజయమ్మ రాసిన లేఖను టీడీపీ పోస్టు చేసి అదే బిగ్ ఎక్స్ పోజ్ అంటూ చెప్పుకుంది. అయితే అప్పటికే ఓ పత్రికతో పాటు వెబ్, యూట్యూబ్ చానళ్లో ఆ అంశం ప్రచారం జరగడంతో టీడీపీ చెప్పుకున్న సెన్సేషన్ క్రియేట్ చేయలేకపోయింది. అదేవిధంగా అదే సమయానికి బిగ్ బ్లాస్ట్ అన్న వైసీపీ కూడా పేర్లు లేకుండా ఓ టీడీపీ నేతకు డ్రగ్స్ లింకులు ఉన్నాయంటూ ఆధారాలు లేని పోస్టు వేసి తుస్సుమనిపించింది. ఇక తాజాగా అదే క్రమంలో వల్లభనేని వంశీ ఎపిసోడులో ట్రూత్ బాంబు పేల్చుతామంటూ నిన్న ప్రకటించింది. రాష్ట్రంలో ప్రస్తుతం హాట్ టాపిక్ గా ఉన్న కేసులో వైసీపీ ఏం బాంబు పేల్చుతుందా? అంటూ అంతా ఎదురుచూశారు. అయితే అప్పటికే అందరికీ తెలిసిన సత్యవర్ధన్ వాంగ్మూలాన్ని బయటపెట్టి అభిమానుల ఉత్కంఠను వైసీపీ నీరుగార్చేసింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో తన ఫిర్యాదును ఉపసంహరించుకుంటూ సత్యవర్ధన్ గతంలో మేజిస్ట్రేట్ కు వాంగ్మూలమిచ్చారు. అయితే సత్యవర్ధన్ ను బెదిరించడం వల్లే ఆయన ఫిర్యాదు వాపసు తీసుకున్నాడని పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేశారు. ఈ కేసులోనే వంశీని అరెస్టు చేశారు. ఈ ఎపిసోడ్ పై వారం రోజులుగా చర్చ జరుగుతుండగా, టూత్ బాంబు పేరిట వైసీపీ పాత విషయాన్నే చెప్పడంతో ఆ పార్టీ అభిమానులు కూడా నీరు గారిపోయారంటున్నారు. ఇక అదే సమయానికి టీడీపీ చెప్పపెట్టకుండా పెద్ద ఆటం బాంబే పేల్చింది. వంశీ ఇంట్లో సీసీ ఫుటేజ్ ను బయటపెట్టింది. ఆ వీడియోలో వంశీ, సత్యవర్ధన్ ఇద్దరూ ఉన్నారు. ఇప్పటివరకు సీసీ ఫుటేజీ ఉందని చెప్పడమే కానీ అది బయటపెట్టలేదు. అయితే వైసీపీ ట్రూత్ బాంబుకు విరుగుడుగా టీడీపీ వంశీ ఇంట్లో సీసీ ఫుటేజీ రిలీజ్ చేసి ఆటం బాంబు పేల్చింది. వైసీపీ ట్రూత్ బాంబు కన్నా కొద్దిగా మిన్నలా ఈ సీసీ ఫుటేజ్ పై ఎక్కువగా చర్చ జరిగిందని అంటున్నారు. మొత్తానికి ఏపీలో కొత్త ట్రెండ్ లా మారిన పొలిటికల్ బాంబు కల్చర్ మున్ముందు ఎలాంటి సెన్సేషన్ ఇష్యూలను బయటకు తీస్తుందో చూడాలి.

## ఇబ్రహీంపట్నంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):-**హిందూ హృదయ్ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 389వ జయంతి వేడుకలు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లొ రాధ రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారాసు కృష్ణమోహన్ పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ పోరాట పటిమను,గొప్ప తనాన్ని కొనియాడారు. హిందూ సామ్రాజ్య స్థాపనకోసం కృషిచేశారు,మొగలి చక్రవర్తులను గడగడ లా హిందూ సామ్రాజ్యం ను విస్తరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ మైలవరం ఇన్చార్జి సూరజ్, చల్లా ఆంజనేయులు, కొండిసెట్టి మల్లేశ్వరరావు,కరుకుమల్లి సత్యవతి,తివారీ,ఉప్పల వెంకట రమణ కుమార్, శ్రీనివాసరావు,నక్క రమేష్,కృష్ణం రాజు నడకుడిటి,బుల్లిపాము,కొమరవల్లి ప్రకాశరావు పాల్గొన్నారు.

### బొప్పాయి చెట్లను నరికిన గుర్తు తెలియని వ్యక్తులు

**కళ్యాణదుర్గం:ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బ్రహ్మసముద్రం మండలం రాయలప్పదొడ్డి సర్పంచ్, వైసీపీ సీనియర్ నాయకుడు రామ్మోహన్ కు చెందిన బొప్పాయి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం నరికివేశారని ఆయన వివరించారు. రామ్మోహన్ ఐదు ఎకరాల్లో బొప్పాయి సాగు చేశారు. 70 బొప్పాయి చెట్లను నరికి వేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తల్లిదండ్రుల హితవు

మితిమీరితే తప్పులు
అమితమైన అప్పులు
ఎప్పటికైనా ముప్పు
తగలబెట్టే నిప్పులు
విస్తారమైన మాటలు
మచ్చ తెచ్చే చేతలు
మిక్కిలి ప్రమాదకరము
అదుపు తప్పిన తలపులు
నీటి మీద రాతలు
నిస్సారపు జలములు
శోధింపగ లోకాన
నిలకడ లేని మనుషులు
గురువులు లేని చదువులు
చమురు లేని ప్రమిదలు
అంతంత మాత్రమేనోయ్!
అభివృద్ధి లేని బ్రతుకులు



-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు

# సమగ్ర గ్రామాభివృద్ధికి పంచాయతీ ఛాంపియన్స్ కృషి చేయాలి

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన " పంచాయతీ ఛాంపియన్స్"**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన "వికసిత్ పంచాయత్" భాగంగా ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట రూరల్ మండలం నుంచి పంచాయతీ ఛాంపియన్స్ గా శిక్షణ పొందిన 8 మంది బుధవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. లో గ్రామ పంచాయతీలను సమగ్రంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశం పై ఫిబ్రవరి 10 తేదీ నుండి 16వ తేదీ వరకు శిక్షణ పొందిన అనేక విషయాల గురించి పంచాయతీ ఛాంపియన్స్ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కు వివరించారు . ఎన్ఐఆర్ ఎన్ఐఆర్ డి పిఆర్ లో నిర్వహించే ప్రొగ్రామ్స్ గురించి అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండలం యువకుల్ని భాగస్వాములు చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. సమగ్ర గ్రామాభివృద్ధికి పంచాయతీ ఛాంపియన్స్ క్రియాశీలకంగా పని చేయాలన్నారు. ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధన కోసం ఎన్టీఆర్ జిల్లాలోని సమగ్ర గ్రామాలభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) లక్ష్యాన్ని పంచాయతీ ఛాంపియన్స్ నెరవేర్చాలన్నారు. పంచాయతీ ఛాంపియన్స్ కి అన్ని విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. జగ్గయ్యపేట రూరల్ మండలం నుంచి పంచాయతీ ఛాంపియన్స్ గా శిక్షణ పొందిన పేరం రమేష్, దోరేపల్లి బాల గోపి, బాణావత్ సతీష్ నాయక్, పిల్లి చిట్టిబాబు, కొరివి సైదులు, ఎస్ కే నాగులు, కాకనబోయిన క్రాంతి కుమార్, తీగల రాజేష్ తదితరులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# పిల్ల సైకో వంశీని పరామర్శించేందుకు పెద్ద సైకో వచ్చాడు

- ఒక పథకం ప్రకారం కిరాయు మూకలను తీసుకుని విజయవాడ వచ్చాడు
- మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్వజం



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పిల్ల సైకోను పరామర్శించడానికి పెద్ద సైకో వచ్చాడని, ఓ పథకం ప్రకారం కిరాయి మూకల్ని వెంట తెచ్చుకొన్నాడని మాజీ సిఎం పై మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. మంగళవారం బుద్దా తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు గుప్పించారు. ఆయన పన్నాగంపోలీసులు ముందే పసిగట్టి ఎక్కడికక్కడ నివారించారన్నారు.పోలీసులు ఎక్కడున్నా వారి బట్టలు ఊడదీస్తానని చేసిన వ్యాఖ్యలు జగన్ నైజాన్ని మరోసారి బయట పెట్టాయని నీ పిల్లలు ను కలవాలన్న కూడా అదే పోలీసులు అనుమతి నీకు ఉండాలని జగన్. గుర్తు పెట్టుకోవాలని సలహా ఇచ్చారు.వంశీని కలిసిన తరువాత జగన్ పని అయిపోయిందనినందిగం సురేష్ ని ఇలా ఎందుకు కలవలేదని బుద్దా ప్రశ్నించారు.కొడాలి నాని, వల్లభనేని వంశీమోహన్, దేవినేని అవినాష్ అంటే చంద్రబాబు కు అసూయ అంటజగన్ వ్యాఖ్యలు చూసి వంశీ సతీమణి అక్కడే నవ్వుకుంటున్నారు. ఆ వీడియోని ఒక్కసారి చూసుకో అంటూ బుద్దా అన్నారు. అధికారంలో ఉండగా తొడలు కొట్టి, మీసం తిప్పి, జబ్బలు చరిచారు.అలాంటి వారి పరిస్థితి ఏంటోకొడాలి నాని నిన్న జగన్ తో వచ్చి .. మళ్లీ అప్పుడే వెళ్లిపోయాడని ఇదే ఉదాహరణ అన్నారు. ఆనాడు ప్రతిదానికిసవాళ్లు చేసిన కొడాలి నానికి నేడు ఎందుకంత భయమని ఎద్దేవా చేశారు.గన్నవరం లో చంద్రబాబు నిలపెట్టిన వెంకట్రావు చేతిలో వంశీగుడివాడ లో కొత్త అభ్యర్థి చేతిలో కొడాలి నానీ లు ఓడిపోయినా సిగ్గు రాలేదా అంటూ ప్రశ్నించారు. వంశీ, నానీలను నిజంగా లోపల వేయాలంటే నెల్లో నే జైలుకు పంపే వాళ్లం మెమెంతో ఓర్పుతో ఉన్నాం....విజయవాడ లొ బీభత్సం సృష్టించాలని జగన్ ఆలోచన చేశారని ఆరోపించారు.నీ ప్రభుత్వం లో అదే పోలీసులు ను వాడుకుని అక్రమ కేసులు మా వాళ్ల పెట్టించారు. ఇప్పుడు అదే పోలీసులు సంగతిచూస్తా అని జగన్ బెదిరిస్తున్నాడని ఇది దిగజారుడు తనమన్నారు.వంశీ ని పరామర్శించిన జగన్ చరిత్ర హీనుడిగా మిగిలాడు జగన్ ఒక్కడే జైలుకి వెళ్లి వంశీతో మాట్లాడవచ్చు కదాఅరాచకాలు, అల్లర్లు చేసేందుకే కార్యకర్తలు ను వెంటేసుకుని జగన్ వచ్చాడని బుద్దా ఆరోపించారు.చంద్రబాబు పై విమర్శలు చేసిన జగన్ కు వంశీ వ్యాఖ్యలు గుర్తు రాలేదా వంశీ... చంద్రబాబు, భువనమ్మ లని తిడితే జగన్ పై శాచిక ఆనందం పొందాడు వంశీ రౌడీయిజం, బూతులు గురించి జగన్ కు తెలియదా వంశీ, కొడాలి నాని, అవినాష్ ల దాడులు, బూతులను జగన్ సమర్ధించాడుఈసారి పులివెందుల లో కూడా జగన్ ఓటమి ఖాయమని వంశీ, నాని, వ్యాఖ్యల వల్లే వైసిపి నష్టం జరిగిందని ఆ పార్టీ వాళ్లే అంటున్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో శాంతి భద్రతలు కంట్రోల్ లో ఉందని బుద్దా కితాబిచ్చారు.ఇప్పుడు ఇది చెడగొట్టడమే లక్ష్యం తో జగన్ కుట్ర చేస్తున్నారుజగన్ పక్కన ఉన్న వారందిపైనా కేసులు ఉన్నాయన్నారు.జగన్... ఇక నీ ఆటలు సాగవు.. ప్రజలే నీ సంగతి తేలుస్తారుఇప్పుడు అయినా ప్రజలకు మేలు చేసేలా పని చేయండి వంశీ, కొడాల నానీల నోటి దూల వల్ల ఎంతోమంది ఇబ్బందులు పడ్డారుఇప్పుడు వాళ్ల పాపం పండింది.. చట్టపరంగా చర్యలు తప్పవుమేము వాళ్ల లాగా చట్ట విరుద్ధంగా పని చేయంఅధికార మదంతో వాగిన వారంతా జైలుకి వెళ్లక తప్పదని బుద్దా హెచ్చరించారు.

# పేదల కష్టాలు పెద్దలకు పట్టవా??

- వైస్సార్ కాలనీ వాసుల గోడు పట్టించుకోండి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కి కందుల పరమేశ్వరరావు వినతిపత్రం అందజేత

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైయస్సార్ కాలనీ స్థానికులు పరమేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుల పరమేశ్వర రావు జిల్లా కలెక్టర్ కి మంగళవారం స్థానిక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వారు పడుతున్న కష్టాలను వివరించారు విజయవాడ లో అతిపెద్ద వైఎస్ఆర్ కాలనీలో సుమారుగా 35000 మంది నివాసముంటున్నారు.,గతంలో ఆర్టీసీ బస్సులు గ్రౌండ్ పక్క నుంచి బుడమేర వంతెన మీదగా పక్కన రోడ్డు నుంచి, బుడమేరకు మరో పక్కన బుడమేర వంతెన మీద నుంచి గ్రౌండ్ దగ్గరికి వచ్చేవి.అప్పుడు వృద్ధులు,వికలాంగులు,గర్భిణి స్త్రీలు హాస్పిటల్ కి వెళ్ళటానికి ఇంటివద్దనే బస్ఎక్కి వెళ్లేవారు. విద్యార్థుల్ని వాళ్ల తల్లిదండ్రులు ఇంటివద్దనే బస్ ఎక్కించేవాళ్ళు.ఇప్పుడు కాలనీలో ప్రతి అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న రోడ్లు అక్రమణలకు గురయ్యాయని కందుల పరమేశ్వర రావు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.కాలనీలో రోడ్డు పక్కన ఉన్న కొంతమంది ఫ్లాట్స్ వారు గవర్నమెంట్ నిబంధనలకు విరుద్ధంగా గోడలు పగలగొట్టి రోడ్డు వైపు షెడ్డులు వేసి వ్యాపారం చేస్తున్నారు. అదికూడా సరిపోనట్టు మళ్లీ తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం చేస్తున్నారు.అవి కొనటానికి వచ్చిన వారు వారి వాహనాలను రోడ్డుకు అడ్డంగా నిలుపుతున్నారు. రోడ్డుకి ఇరువైపులా అలా ఉండటం వల్ల కనీసం ఆటోలు మరియు స్కూల్ బస్ లు వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని వివరించారు.బస్సులు ఆగే కాలనీ గ్రౌండ్లో ముసలివారు,గర్భిణీ స్త్రీలు,వికలాంగులు,విద్యార్థులు, స్థానికులు, కార్మికులు,అక్కడ బస్సు షెల్టర్ లేక కూర్చోడానికి బెంచీలు కూడా లేక ఇబ్బంది పడుతున్నారు. కలెక్టర్ ఒకసారి వైయస్సార్ కాలనీ లో పర్యటించి బస్సు స్టాపు నందు షెల్టర్ మరియు కుర్చీలు లేదా బెంచీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.రాత్రిపూట ఇంటి ముందు బళ్ళు పెట్టుకుంటానికి, టూవీలర్,ఆటోలు గాని ఇంటి ముందు నిలుపుకోవడానికి అవకాశం లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విధంగా రోడ్డునీ అక్రమంగా ఆక్రమించుకోవడం అన్యాయం అని ప్రశ్నించిన స్థానికుల మీదకి సదరు ఆక్రమణదారులు గొడవకి వస్తున్నారు. ఈ విషయమైన ప్రతి వారం స్థానిక పోలీస్ స్టేషన్లో కనీసం ఒక కేసు అయినా నమోదు అవుతున్నది. ప్రతి అపార్ట్మెంట్ కి రెండు వైపులా 100 అడుగుల వెడల్పు రోడ్డు ఉన్నా చిన్నపాటి కార్యక్రమం చేసుకోవటానికి కూడా అవకాశం లేదు.ప్రతి అపార్ట్మెంట్ కి 32 ఫ్లాట్స్ కలవు,అందులో ఎవరైనా మరణించినచో శవం పెట్టుకోవటం కోసం కూడా జాగా లేదు.కేవలం ఈ ఆక్రమణల వలన మాత్రమే తాము కాలనీ లోనికి బస్సులని నడుపలేకపోతున్నామని, ఈ అక్రమాలను తొలగిస్తే ఆర్టీసీ వారు కాలనీ లోపల నుంచి బస్సులు నడుపుతామని తేల్చి చెబుతున్నారు.గతంలో మున్సిపల్ కమిషనర్ కాలనీలో ఉన్న ఆక్రమణలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమణలను తొలగిస్తూ వాళ్లపై కేసు నమోదు చేసి జరిమానా విధించేవాళ్లు, వాళ్లపై తగు చర్యలు తీసుకునేవాళ్లు కలెక్టర్ కాలనీలో పర్యటించి అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించవలసిందిగా కాలనీవాసులు అభ్యర్థిస్తున్నామని పరమేశ్వరరావు జిల్లా కలెక్టర్ కి సమగ్రంగా వివరించారు.




# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన జక్కుల విజయ్.



**కలిదిండి ఫిబ్రవరి 19 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,కలిదిండి మండలం,గురుర్వాయిపాలెం గ్రామానికి చెందిన గూట్ల చిట్టీ మాణిక్యాలరావు ధర్మలత జేష్ఠ కుమార్తె గుట్ల మైనా వివాహవేడుకలో పాల్గొన్న కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్,గూట్ల ఈశ్వర్, మానికొండా రాజరావు, భూపతి యోసేబు, మధు తదితరులు పాల్గొని గుట్ల మైనా కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సనాతన ధర్మ పరిరక్షకుడు, హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ

**టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు**






**కనిగిరి ఫిబ్రవరి 19 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని స్థానిక సిఎస్ పురం రోడ్డులో ఆరె మరాఠీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చత్రపతి శివాజీ చిత్ర పటానికి పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, ఆరె మరాఠీ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు, కొండిశెట్టి వెంకటరమణయ్య మాట్లాడుతూ చత్రపతి శివాజీ వీర యోధుడని, శివాజీ పోరాట పటిమ భారతీయులకు స్పూర్తిదాయకం అని,చత్రపతి శివాజీ దేశంలో హిందూజాతి గౌరవాన్ని పెంచిన మహోన్నత వ్యక్తి అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో దైండే శివశంకర్, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఇర్రి కోటిరెడ్డి మెంటా నరసింహారావు, పందిటి హరీష్, జాజం శ్రీనివాసులు, అంబారం శ్రీనివాసులు, జగదాభి మాల్యాద్రి, దైండే రామాంజనేయులు ,జాజం శివాజీ ,గాయకవాడ సాయి ,జాజం నాగేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతోత్సవం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ):**మియపూర్ డివిజన్ పరిధిలోని శివాలయం నుండి తారణగర్ శ్రీ తుల్జా భవాని ఆలయం వరకు రచమల్ల నాగేశ్వర్ గౌడ్,మల్లేష్ మరియు యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతీయుల సంరక్షణకి అనేక యుద్ధాలు చేసిన మహావీరుడని,బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ వేరేందర్ గౌడ్,నియోజకవర్గ నాయకులు మన్నెపల్లి సాంబశివరావు,రామచందర్గౌడ్,రవి కుమార్,రాంబాబు, నవీన్,లక్ష్మీ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలో నిమ్రా దంత వైద్య కళాశాల విద్యార్థిని ప్రతిభ



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):-** నిజామాబాద్ మేఘన ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి దంత వైద్య విద్యార్థుల కాన్ఫరెన్స్ లో నిమ్రా దంత వైద్య కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సయ్యద్ అఫ్షా ఫర్హీన్ సైంటిఫిక్ పేపర్ ప్రెజెంటేషన్ విభాగంలో రివల్యూషనైజింగ్ డెంటిస్ట్రీ - ద న్యూ ఇరా ఆఫ్ డెంటల్ ఎక్విప్మెంట్ అనే శీర్షికతో చేసిన సైంటిఫిక్ ప్రజెంటేషన్ మొదటి స్థానం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా దంత వైద్యరంగంలో జరుగుతున్న అధునాతన పరిశోధనలు ఎన్నో నూతన పరికరాలను, వైద్య విధానాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నాయి. దంత వైద్యంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయి. ఈ నూతన విజ్ఞానాన్ని అర్థం చేసుకోవడం ద్వారా దంత వైద్య విద్యార్థులు తమ రోగులకు అధునాతన వైద్య సేవలు అందించగలుగుతారు. ఈ విషయాలన్నీ ఈ ప్రెజెంటేషన్లో చర్చించబడ్డాయి. కేవలం క్లాస్ రూమ్ బోధనకే పరిమితం కాకుండా, జాతీయ అంతర్జాతీయ స్థాయి సదస్సులు, కాన్ఫరెన్సుల్లో పాల్గొనడానికి తమ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సాహిత్య రెడ్డి తెలిపారు. పేపర్ ప్రజెంటేషన్ చేసిన విద్యార్థినితోపాటు, ఈ ప్రెజెంటేషన్కు గైడెన్స్ ఇచ్చిన ప్రోస్తోడాంటిక్స్ విభాగం ప్రొఫెసర్ డా. శ్రీనివాస్, ఎండోడాంటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. శ్రీవిద్య, కాన్ఫరెన్సులో పాల్గొన్న ఇతర విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు.

## అనంత రైల్వే పోస్ట్ ఆఫీస్ లో సర్వర్ ప్రాబ్లమ్

**అనంతపురం ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి)**అనంత రైల్వే పోస్ట్ ఆఫీస్ లో బుధవారం సర్వర్ సమస్య తలెత్తినట్లు వినియోగదారులు వాపోయారు. అనంత రైల్వే పోస్ట్ ఆఫీస్ లో వారంలో 6 రోజులు పని దినాలు అయితే 4 రోజులు టెక్నికల్ ఇష్యూ, సర్వర్ ప్రాబ్లెమ్ ఉంటోందని వినియోగదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఇకపై పేపర్‌లెస్ అడ్మినిస్ట్రేషన్..

● ఖచ్చితంగా ప్రక్షాళన జరగాలి ● వచ్చే ఖరీఫ్‌కు దేశంలో నెంబర్ వన్‌గా ఉండేలా సివిల్ సప్లై డీఎస్వోలు, డీఎంలు సిద్ధం కావాలి
● వర్క్‌షాప్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్






**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు అందిస్తున్న సేవల్లో లోపాలను గుర్తిస్తూ మరింత మెరుగైన సేవలందించేందుకు డీఎస్వోలు, డీఎంలు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయవాడ కానూరులోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి అధ్యక్షతన బుధవారం ఉదయం సివిల్ సప్లై జిల్లా అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అధికారులందరూ కలిసి టీం స్పిరిట్‌తో పని చేద్దామని పిలుపునిచ్చారు. ప్రజలకు జవాబుదారీతనం పెంచే విధంగా పనిచేయాలని, ఇక్కడ సివిల్ సప్లై కార్పొరేషన్ సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ రెండు కలిసి ఒకే నిర్ణయంతో ముందుకు సాగాలని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిలబడి మెరుగుగా పనిచేయడం తద్వారా అంతిమంగా వ్యవస్థ నిలబడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభించిన తర్వాత మిల్లర్లకు వద్దు ప్రభుత్వానికే ధాన్యం అమ్ముతామనే పరిస్థితి రైతు నుంచి వచ్చిందన్నారు. ఇప్పటివరకు 5.21 లక్షల మంది రైతుల నుంచి 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రూ.7,522 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 24 గంటల్లోనే రూ.7,508 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం సేకరణలో 30 వేల లారీల ద్వారా 37 వేల మంది హమాలీలు ధాన్యం సేకరణలో పాల్గొన్నారని తెలిపారు. టెక్నాలజీ వాడకంతో తొలిసారిగా 7337359375 నెంబర్‌కు హాయ్ అని వాట్సాప్ చేయడం ద్వారా ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నష్టపోయి, నమ్మకాన్ని కోల్పోయిన రైతుకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. 93 లక్షల మంది గ్యాస్ బుకింగ్ చేసుకోగా రూ.714.57 కోట్ల నగదు లబ్ధిదారుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్ డెలివరీ సమయంలో అదనపు చార్జీలు వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడానికి, పథకాల అమలులో పారదర్శకత పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి నాదెండ్ల పిలుపునిచ్చారు. అందుకు ప్రజల్లో ఉన్న సందేహాలను నివృతి చేయాల్సిన బాధ్యత జిల్లా స్థాయి అధికారులదేనని స్పష్టం చేశారు. అందుకు తగ్గట్లుగా అధికారుల సిద్ధం కావాలని, క్షేత్రస్థాయిలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. గ్యాస్ డెలివరీపై ఎటువంటి చార్జెస్ లేవు అనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో ఆన్‌లైన్ వ్యవస్థ తీసుకురాబోతున్నామని, అందుకు జిల్లా స్థాయి అధికారులు సిద్ధం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రక్షాళన జరగాలని, గతంలో ఉన్న అలవాట్లు మారాలని ఆ విధంగా పౌరసరఫరాల జిల్లా స్థాయి అధికారులు నిర్ణయం తీసుకోవాలన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఆన్‌లైన్ వ్యవస్థకు సిద్ధం కావాలన్నారు. జిల్లాస్థాయిలో ఈ ఆఫీస్, ఈ ఫైల్ కు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గత 25 సంవత్సరాల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రేషన్ షాపు నుంచి ఒక బస్తా బియ్యం దారి మళ్ళితే వెంటనే ఫోన్ వచ్చేదని, ఈ విధంగా ప్రజలకు రేషన్ మాఫియాపై అవగాహన పెంచాలని సూచించారు. అదేవిధంగా ఎమ్ డి యు వాహనాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. దేశంలో ఇప్పటికీ చాలామంది పేదవాళ్లు ఆహారం(ధాన్యం) కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వచ్చే అకడమిక్ సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా మిడ్ డే మీల్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ళకు పౌర సరఫరాల శాఖ నుంచి సన్న బియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్‌తో అందించబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సివిల్ సప్లై, తూనికలు-కొలతలు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## రీసర్వే లెక్కలు పక్కాగా ఉండాలి..

**తప్పులకు తావులేకుండా కొనసాగించాలి**
**-కేతనకొండ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీ శా**



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):-** సమగ్ర రీసర్వే లెక్కలు పక్కాగా ఉండాలని.. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో సర్వే కార్యకలాపాలు కొనసాగించాలని, ప్రతిదశలోనూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్‌లైన్లో గ్రామానికి సంబంధించి రీసర్వే స్థితిగతులను పరిశీలించారు. గ్రామం పరిధిలో 608 ఎకరాలకు గ్రౌండ్ ట్రూతింగ్ జరిగినట్లు సర్వేయర్లు వివరించగా.. అందుకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత చేపట్టాల్సిన గ్రామ సభలు, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితరాలపై కలెక్టర్ క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా రైతులకు కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి రైతుకు వారి పొలాల సర్వే నిర్వహణ విషయాన్ని నోటీసు ద్వారా తెలియజేశారా? లేదా నోటీస్ బోర్డులో సమాచారాన్ని పొందుపరుస్తున్నారా? లేదా? తదితర విషయాలను అడిగారు. రైతులకు ఏవైనా సందేహాలుంటే వారితో మాట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. గ్రామంలో జరిగే రీ సర్వే కార్యకలాపాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. రీ సర్వేతో రైతులకు ఏవిధంగా కచ్చితమైన కొలతలతో ముమ్ముందు రికార్డులు అందుబాటులోకి వస్తాయో వివరించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.వరప్రసాద్, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## వేసవికి ప్రణాళిక సిద్ధం

**అధికారులతో సమీక్ష సమావేశం**
**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేసవిలో విజయవాడ నగర పాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలలో ఎటువంటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోకూడదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం కార్పొరేషన్ ప్రథమ కార్యాలయంలో గల నూతన భవనంలోని సమావేశపు హాల్లో ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ప్రత్యేకించి త్రాగునీటి సరఫరా లో కొండప్రాంతాలకి ఎటువంటి లోటు లేకుండా నీటి సరఫరా జరగాలని అన్నారు. అందుకు అనుగుణంగా కావాల్సిన వాహనాలను, వాటర్ ట్యాంకర్లను, సమకూర్చుకోవాలని. జనాభా ఎక్కువగా ఉన్నచోట త్రాగునీటి సౌకర్యాలను మరింత పెంచాలని, కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కావలసిన చర్యలను తీసుకోవాలని. గత సంవత్సరంలో మంచి నీటి సమస్యలు ఉన్న ఇల్లులు, ప్రదేశాలు ను దృష్టిలో ఉంచుకొని ముందుగానే వారికి నీటి సరఫరా అయ్యేటట్టు ప్రణాళికను సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోగల ప్రాజెక్టులు, పార్కుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రస్తుతం ఉన్న అన్ని బోరులను ఉపయోగంలోకి తీసుకురావాలని, అసిస్టెంట్ ఇంజనీర్లు అందరూ ప్రజలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకొని వారి ఇబ్బందులను కనుక్కొని, వారికి అన్ని అవసరాలు తీరేటట్టు, ఇబ్బందులు లేకుండా చూసేటట్టు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. విజయవాడ నగర పరిధిలోగల అన్ని ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎటువంటి నీటి లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ లీకేజీలన్నీ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు పక్కా ప్రణాళికతో తదుపరి నిర్వహించే సమీక్ష సమావేశంలో చర్చించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలో గల అసిస్టెంట్ ఇంజనీర్లతో, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో వారు విధులు నిర్వహిస్తున్న వార్డు, ఆ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఆ సమస్యలను పరిష్కరించే దిశగా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో సూపరిండెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ భద్రత విషయంలో ప్రభుత్వ తీరు దారుణం !!

**వైసిపి నేత, జిల్లావక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కనీస గిట్టుబాటు ధర లభించక, ప్రభుత్వ సహకారం లేక తీవ్ర ఇబ్బందులలో అల్లాడుతున్న మిర్చి రైతులను కలిసి, వారితో మాట్లాడేందుకు గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కి భద్రత విషయంలో ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై వైసిపి సీనియర్ నేత, జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పక్కకనీస గిట్టుబాటు ధర లభించక అల్లాడుతున్న రైతులను పట్టించుకోక వారి ఉసురు పోసుకుంటున్న ప్రభుత్వం, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నేతగా, జెడ్ ప్లస్ సెక్యూరిటీ కలిగిన మాజీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డి వారిని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పడానికి వెళ్తే, నేటికీ కనీసం రైతులను పట్టించుకోని ప్రభుత్వం వైఎస్ జగన్మోహనరెడ్డి రైతుల పరామర్శకు వెళ్తే ఆయనకు ఏ మాత్రం భద్రత కల్పించకుండా కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఇది టిడిపి కూటమి ప్రభుత్వ కుట్ర కాదా ? అని గౌస్ మొహిద్దీన్ ప్రశ్నించారు? తాము అధికారంలో ఉండగా ఏనాడు చంద్రబాబు రక్షణ విషయంలో ఇలా వ్యవహరించలేదని, ఇలా తమ ప్రభుత్వం చేసి ఉంటే నాడు చంద్రబాబు బయట తిరగగలిగేవారా ?అని గౌస్ మొహిద్దీన్ ప్రశ్నించారు? రైతుల విషయంలో దున్నపోతు మీద వానపడ్డ చందంగా వ్యవహరించిన ప్రభుత్వం, వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు ఉత్తరం రాయడం, వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ప్రభుత్వానికి ముళ్ళు కర్రతో పొడిచిన చందంగా ఉందని గౌస్ మొహిద్దీన్ అభివర్ణించారు ! ప్రభుత్వం ఇకనైనా ఇటువంటి కుట్రపూరిత కార్యక్రమాలను కట్టిపెట్టి ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలని గౌస్ మొహిద్దీన్ హితవు పలికారు.

## లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోండి.

**ఎఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**



**మచిలీపట్నం ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యాబుద్ధులు నేర్పించాల్సిన కళాశాల ప్రిన్సిపల్ మహిళా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నా ఘటన స్థానికంగా వెలుగులోకి వచ్చింది. మచిలీపట్నం ఈడేపల్లిలో గల ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని స్టూడెంట్ నాయకులు తెలిపారు. మచిలీపట్నం ఈడేపల్లి ఆదిత్య డిగ్రీ కళాశాల లో మహిళా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ కళాశాల ముందు బైఠాయించారు....... ఆదిత్య కళాశాల బోర్డులను చించివేసి కళాశాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత నాలుగు రోజుల క్రితం ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ మహిళా విద్యార్థులను లైంగికంగా వేధింపులకు పాల్పడుతున్నాడని, మహిళా విద్యార్థులతో అసభ్యకరంగా వాట్సఅప్ చాటింగ్ చేస్తున్నాడని ఎఎస్ఎఫ్ఐ నాయకులు మీడియా ముందు వాపోయారు. సదర విషయాన్ని ఎఎస్ఎఫ్ఐ నాయకులు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లగా యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతం లో శ్రీకాకుళం లో ఉన్న ఆదిత్య కళాశాలలో మహిళ విద్యార్థుల పై ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడగా దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారన విషయాన్ని గుర్తు చేశారు ఎఎస్ఎఫ్ఐ నాయకులు. మహిళా విద్యార్థులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదిత్య కళాశాల ల నిర్వహణను అడ్డుకుంటామని ఎఎస్ఎఫ్ఐ నాయకులు యాజమాన్యం ను హెచ్చరించారు. లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనపై ఆదిత్య కళాశాల యాజమాన్యం స్పందిస్తూ నాలుగు రోజుల క్రితం మచిలీపట్నం ఆదిత్య కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ పై డిగ్రీ చదువుతున్న మహిళ విద్యార్థినితో ఆసభ్యకరంగా చాటింగ్ చేస్తున్నాడంటూ తల్లిదండ్రులు ఫిర్యాదు ఇచ్చారని దానిపై విచారణ జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ప్రిన్సిపల్ ను విధుల నుండి తొలగించి, నూతన ప్రిన్సిపల్ ను నియమించామని తెలిపారు. సదరు విషయంపై పోలీసు లకు ఫిర్యాదు చేస్తామని కళాశాల యాజమాన్యం తెలిపారు

## క్విజ్ పోటీలలో సత్తా చాటిన చీపినాపి విద్యార్థులు



**కలువాయి ఫిబ్రవరి 19 (వార్తా ప్రభ)** బుధవారం కలువాయి రెడ్ క్రాస్ సంస్థ నిర్వహించిన మండలం స్థాయి క్విజ్ కాంపిటీషన్ లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు చిరంజీవి షేక్ ఖాజానబీ ప్రథమ బహుమతిని చిరంజీవి కోడూరు కార్తీక్ తృతీయ బహుమతిని గెలుచుకుని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా చీపినాపి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సడ్డా జనార్ధనరెడ్డి మరియు జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి కలువాయి మండలం బ్రాంచి రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు కామిశెట్టి వేంకటేశ్వర్లు బి.వి.ఎన్.ఆర్ పాఠశాలప్రధానోపాధ్యా యుడు షేక్ అబ్బాస్ ఆలీ విద్యార్థులను అభినందించారు. అలాగే చీపినాపి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సడ్డా జనార్ధనరెడ్డి గారిని మెమెంటో, దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి.

**అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆండ్రాజు శ్రీనివాసరావు.**



**కలిదిండి ఫిబ్రవరి 19 (వార్తా ప్రభ)** ఉమ్మడి కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు. డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వరావు కోరారు. ఈనెల 27వ తేదీన జరగనున్న ఉమ్మడి కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన బిజెపి కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విద్యాసంస్థల అధినేత మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించమని, కలిదిండి మండలం, మట్టగుంట గ్రామంలో కూటమి నాయకులతోకలసి పట్టబద్రుల ఓట్లను అభ్యర్థించారు. పట్టబద్రులందరూ రాజేంద్ర ప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి అంకెపై వేసి అత్యధిక మెజార్టీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించి పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అంద్రాజు దుర్గారావు, తిరుమాని గోపాలకృష్ణ ,ఒడుగు గణపతి, కోకా తాతయ్య, వాటాల పోతురాజు, వాతాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల స్వయంకృషితో విజయాలు సొంతం






**విజయవాడ పశ్చిమ,ఫిబ్రవరి 19:(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టుదల, స్వయంకృషి ఉంటే తప్పకుండా విజయం సాధించవచ్చని ఇమీస్ మేనేజింగ్ డైరెక్టర్ డి.నాగలక్ష్మి అన్నారు. మస్త్ 2కె 25 పేరుతో కె.బి.ఎన్. కళాశాల పి.జి. విభాగం బుధవారం కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మేనేజ్ మెంట్ ఈవెంట్ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ఎప్పటికప్పుడు మారుతున్న పోకడలను అవగాహన చేసుకుంటూ తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ అకడమిక్ అంశాలతో పాటు కల్చరల్, కో కరికులర్ యాక్టివిటీస్ కు తమ కళాశాల అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పి.జి. కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వేంకటేశ్ మాట్లాడుతూ యువతరంలో ప్రతిభను ప్రోత్సహించేదుకు తమ కళాశాల పక్షాన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనడం ద్వారా వ్యక్తిత్వ నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు యువతరంలో సృజనాత్మకత అధికంగా ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనడం ద్వారా మెదడు చైతన్యవంతమవుతుందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 45 కళాశాలల విద్యార్థులు 500 మంది విద్యార్థులు బిజినెస్ క్విజ్, మార్కెట్ మేకర్స్, యంగ్ మేనేజర్, స్టాక్ గేమ్, మూవీ క్విజ్, డ్యాన్స్, మిస్టర్ అండ్ మిస్ మస్త్, ట్రెజర్ హంట్, ఐ.పి.ఎల్. ఆక్షన్, స్పాట్ ఫొటోగ్రఫీ, రీల్ ఇట్ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల కమిటీ అధ్యక్షుడు ఉసిరిక ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, ఎం.బి.ఎ. విభాగాధిపతి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు మరియు బూత్ ఇన్చార్జీలతో ఎమ్మెల్యే కామినేని సమీక్ష సమావేశం.

**ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు.**

**కైకలూరు ఫిబ్రవరి 19 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరు మండలం, వరహాపట్నం గ్రామములో శాసనసభ్యుల నివాసం వద్ద కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం, మండల బూత్ ఇంచార్జిలు మరియు మండల నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ, మండలంలోని నాయకులు అందరూ తమ గ్రామాలలో వున్న ఓటర్లను కలిసి వారి ఓట్లు అభ్యర్థించి ఆలపాటి రాజా కు అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి కాబట్టి ఇంకా వారం రోజులు వున్నాయి ఈ వారం రోజులు ప్రతి నాయకుడు సైనికుడిలా కృషిచెయ్యాలని నాకు ఎలాంటి విజయం ఇచ్చారో ఆలపాటి రాజా కి మరింత విజయం అందించాలని కూటమి నాయకులు కలిసికట్టుగా ఉండి ఓట్లు అభ్యర్థించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, మరియు ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటక బ్యాంక్ బంగారం రికవరీ

## కోటి 40 లక్షల బంగారం బాధితులకు అప్పగించిన పోలీసులు ఇంకా రికవరీ చేయాల్సింది కేజీ?



**మచిలిపట్నం ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల కర్ణాటక బ్యాంక్ లో దాదాపు 3 కేజీల బంగారం మాయం చేసిన కేసులో బంగారంను రికవరీ చేసిన కృష్ణాజిల్లా పోలీసులు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు తెలియజేశారు. కర్ణాటక బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహించి మూడు కేజీల బంగారాన్ని (దాదాపు రెండున్నర కోట్ల విలువ) మాయం చేసిన కేసులో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సోమనాథ్ ను గత నెల 31వ తారీఖున అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు దర్యాప్తును వేగవంతం చేసి మూడు బృందాలను నియమించారు. విచారణ అధికారిగా నగర డి.ఎస్.పి సిహెచ్ రాజా ను నియమించారు. ఈ కేసును నగర డిఎస్పి ఎంతో ప్రతిష్టాత్మకంగా చాకచక్యంగా టెక్నాలజీతో నిందితుడు మాయం చేసిన బంగారాన్ని కనుగొన్నారు. నిందితుడు సోమశేఖర్ ను కస్టడీకి తీసుకొని విచారణ చేపట్టారు. విచారణలో నిందితుడు వివిధ ఎంబిఎఫ్సి నాన్ (బ్యాంకింగ్ ఫైనాన్స్) ప్రవేట్ బ్యాంకులలో తాకట్టు పెట్టిన బంగారాన్ని దాదాపు రెండు కేజీలను డి.ఎస్.పి రికవరీ చేశారు. రికవరీ చేసిన బంగారాన్ని కర్ణాటక బ్యాంక్ యాజమాన్యానికి అప్పగించనున్నారు. రికవరీ చేయాల్సిన కేజీ బంగారాన్ని త్వరలో రికవరీ చేస్తామని తెలిపారు. అయితే ఎంబీఎఫ్సీ బ్యాంకులకు ఎస్పీఆర్ గంగాధర్ లో కొన్ని సూచన చేశారు. బ్యాంకులో కుదవ పెట్టడానికి కస్టమర్లు తీసుకువచ్చిన బంగారాన్ని పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే తాకట్టు పెట్టుకోవాలని ఈ విధంగా చేస్తే దొంగిలించబడిన బంగారం నేరాలు అరికట్టవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా అడిషనల్ వివి నాయుడు, నగర డి.ఎస్.పి సిహెచ్ రాజా, ఆర్ పేట సిఐ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నీ భూటకపు మాటలు ప్రజలు నమ్మరు

## టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 19(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పే భూటకపు మాటలు నమ్మేస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని తెలిపారు టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య.తన హయాంలో చేసిన అరాచకాలు అకృత్యాలు మరిచి విజయవాడ జైల్లో ఉన్న వంశీని పరామర్శించేందుకు వచ్చి నాటకాలకు తెర లేపడని ఆయన తన నాటకాలను కట్టి పెట్టాలని ఘాటుగా విమర్శించారు జంపాల. ఇబ్రహీంపట్నంలో ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అనేకమంది బీసీ నేతలపై అక్రమ కేసులు బనాయించి అడ్డగోలుగా వారి ఇళ్ల గోడలు దూకించి ముద్దాయిల్లాగా అక్రమంగా అరెస్టులు చేయించి వారిని జైల్లో పెట్టించి అనారోగ్యాల పాలు చేసిన విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి మర్చిపోయినట్లు ఉన్నారని, ఆరోజు నీకు లా అండ్ ఆర్డర్ గుర్తుకు రాలేదా అని దుయ్యబట్టారు. నేడు లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందనీ జగన్ వ్యాఖ్యలు చేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. గతంలో సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి కొడాలి నాని వంశీ దేవినేని అవినాష్, జోగి రమేష్, తలశిల రఘురాంలను అడ్డుపెట్టుకొని టిడిపి పార్టీ ఆఫీసుల మీద, చంద్రబాబు ఇంటి మీద దాడులు చేయించిన విషయాన్ని జనం ఇంకా మర్చిపోలేదన్నారు. నీ ప్రభుత్వ హయాంలో చేసిన ఆకృత్యాలకు జనం నీ బట్టలు ఊడదీసి 11 సీట్లకే పరిమితం చేసిన సంగతిని మర్చిపోయి మాట్లాడుతున్నావని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ నమ్ముకున్న పోలీసులు నేడు బట్టలు ఊడదీసుకుని జైలు చుట్టూ తిరుగుతున్నారని ఆయన నమ్ముకుని అరాచకాలు చేసిన వైసీపీ నేతలు పారిపోయారని గుర్తు చేశారు. ఎందరో మహానుభావులు పుట్టిన కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో జగన్ చేసిన వ్యాఖ్యలు తన ఫ్యాక్షనిజాన్ని మరోసారి బయటపెట్టేయన్నారు. ఇప్పటికే అనేకమంది వైసీపీని వీడుతున్నారని భయంతో మరలా అధికారంలోకి వచ్చేది మేమే అంటూ భీరలు పలుకుతున్నాడని అయితే జగన్ బేల మాటలు ఆయన స్వరంలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఎవరైతే చంద్రబాబు ఇంటి ముందు దాడి చేశారు వారందరూ కటకటాల పాలు కాక తప్పదని హెచ్చరించారు. వైసీపీ నేతలు చేసిన అరాచకాలు కిడ్నాప్లు అక్రమాలే వారిని నేడు కటకటాల పాలు చేస్తున్నాయన్నారు. ఇదంతా ప్రజలు గ్రహిస్తూనే ఉన్నారన్నారు రాష్ట్రంలో ఏదో అయిపోతుంది అని లా అండ్ ఆర్డర్ గాడి తప్పుతుందని అక్రమ కేసులు పెడుతున్నారని జగన్ ప్రజలను నమ్మించేందుకు నాటకాలు ఆడుతున్నాడని ఇప్పటికైనా తను నాటకాలను జగన్ కట్టి పెట్టాలని జంపాల హితవు పలికారు.

# చత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకోవాలి

## మాజీ కార్పొరేటర్ఉత్తమ్ చంద్ బండారి



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతీ ఒక్కరూ చత్రపతి శివాజీ నీ ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మాజీ కార్పొరేటర్ ఉత్తమ్ చంద్ బండారి అన్నారు.చత్రపతి శివాజీ జయంతి వేడుకలను భవానిపురం లోని ఎన్డీయే కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎన్డీయే కూటమి నేతలతో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్ ఉత్తమ్ చంద్ బండారి మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ,హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు,మరాఠా సామ్రాజ్య స్థాపనకు కృషిచేసిన యోధుడు చత్రపతి శివాజీ నీ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.చత్రపతి శివాజీ జీవితం ఆధారంగా ఆయన కుమారుడు శంబాజీ జీవిత విశేషాలతో రూపొందిన "ఛావా "చిత్రాన్ని హిందువులందరూ తప్పకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. వన్ టౌన్ సామరంగ్ చౌక్ లో మాజీ కార్పొరేటర్ ఉత్తమ్ చంద్ బండారి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్డీయే కూటమి నేతలతో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి నేతలు పొట్టి శ్రీహరి, డాక్టర్ హనుమంతరావు, వేంపలి గౌరీ శంకర్, రాజు సోలంకి, బండి కాళీ, పిల్లా కళ్యాణ్, విశాల్ జైన్, పివి చిన సుబ్బయ్య, దుర్బేసుల హుస్సేన్, దొడ్డ రాజ తదితరులు పాల్గొన్నారు.

# పశు వికాస్ దినోత్సవం వేళ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పిన ఎస్ఎంఎఫ్జి ఇండియా క్రెడిట్





**అమరావతి ,ఫిబ్రవరి 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్ డే (పివిడి)లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు.అంకితభావంతో బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం కోసం గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించడంలో తమ అత్యుత్తమ నిబద్ధత మరియు కృషిని ప్రదర్శించిన ప్రతి ఉద్యోగికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని స్వామినాథన్ అన్నారు. ఈ సంవత్సరం పశు వికాస్ దినోత్సవం పశువుల సంరక్షణలో అంచనాలను అధిగమించడమే కాకుండా, భారతదేశంలోని బహుళ వేదికలలో ప్రత్యేక విజ్ఞాన సెషన్‌లను పరిచయం చేయటం నిజంగా సంతోషముగా ఉంది, ఇది మాకు గిన్నిస్ ప్రపంచ రికార్డును సంపాదించిపెట్టింది." అని అన్నారు. ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్వామినాథన్ సుబ్రమణియన్ మాట్లాడుతూ "బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠాన్ని నిర్వహించినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నుండి అందుకున్న గుర్తింపు ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్‌లోని ప్రతి ఒక్కరికీ గర్వించదగ్గ మరియు నిర్వచించదగిన క్షణం. ఒక కంపెనీగా, మేము అంతర్జాతీయ స్థాయిలో చరిత్ర పుస్తకాలలో మా పేరును లిఖించుకున్నాము. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ప్రపంచ రికార్డును నెలకొల్పడం గ్రామీణ సంక్షేమం పట్ల మా అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుదన్నారు. ప్రపంచ రికార్డులను సాధించడంలో దాని గొప్ప వారసత్వంపై ఆధారపడి, ఒకే రోజులో అతిపెద్ద పశువుల సంరక్షణ శిబిరాలను నిర్వహించినందుకు, గతంలో పశు వికాస్ దినోత్సవాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ మరియు వరల్డ్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించడం అనందంగా ఉందన్నారు.

# విద్యాభివృద్ధికి సహకరిస్తున్న దాతకు సన్మానం



**చేజర్ల ఫిబ్రవరి 19 (వార్తాప్రభ)** మడపల్లి గ్రామానికి చెందిన జువ్విగుంట వెంకయ్య గత 2 సంవత్సరాల నుండి మడపల్లి హరిజనవాడ పాఠశాలకి సొంత నిధులతో ఒక వాలంటీర్ నీ మరియు పాఠశాలకు అవసరమైన బెంచీలు ఫ్యాన్ లు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం నైట్ ట్యూషన్ పిల్లలకు స్కాలర్షిప్ లు ఇవ్వడం ఇలా దాదాపు 3.5 లక్షలు రూపాయలు ఖర్చు చేసి పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న జువ్వగుంట వెంకయ్య ఎన్ఆర్ఐ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం మండల ద్వితీయ విద్యాశాఖ అధికారి మస్తానయ్య చేతుల మీదగా ఘనంగా సత్కరించడం జరిగింది.పేద పిల్లల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న వెంకయ్యను అభినందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ లీడర్ రవిబాబు సీనియర్ టీచర్ నరహరి సురేష్ సిఆర్ఎంటీ శ్రీనివాసులుపాఠశాల హెడ్ మాస్టర్ తులసి వాలంటీర్ రఘుబాబు పాఠశాల చైర్మన్ గ్రామ సర్పంచ్ ఎం.వెంకటమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతలో భాగంగా 8 సీసీ కెమెరాలను ఓల్డ్ గుంటూరు పోలీసులకు అప్పగించిన కిమ్స్ శిఖర హాస్పిటల్




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సామాజిక బాధ్యతలో భాగంగా గుంటూరు కాకాని రోడ్, మంగల్దాస్ నగర్ లో కిమ్స్ శిఖర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 8 సీసీ కెమెరాల సర్వేలెన్సును బుధవారం ఓల్డ్ గుంటూరు పోలీసులకు అప్పగించిన కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని కిమ్స్ శిఖర రీజనల్ సి ఓ ఓ సుధాకర్ జాదవులు ఓల్డ్ గుంటూరు పోలీసులకు అందజేశారు. మల్టీస్పెషల్టి కేర్ హాస్పిటల్ గా సేవలందిస్తున్న కిమ్సికర్ హాస్పిటల్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఈ సందర్భంగా కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని తెలిపారు. సీసీ కెమెరాల ను ఓల్డ్ గుంటూరు ఇన్స్పెక్టర్ వై.వి సోమయ్య, ఎస్సైలు ఎన్ సి ప్రసాద్, ఎస్ కె అబ్దుల్ రెహమాన్ల ను కలిసి అప్పగించారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఓల్డ్ గుంటూరు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ బూడిద తవ్వకాలను అడ్డుకున్న స్థానికులు



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 19 (వార్తా ప్రభ ప్రతినిధి):-**పశ్చిమ ఇబ్రహీంపట్నం ట్రాక్ టర్మినల్ లోపల అక్రమ బూడిద రవాణా ను అడ్డుకున్నారు స్థానికులు.పైపులు పగలగొట్టి సైతం బూడిద చెరువుగా మార్చి, అక్రమ రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటున్న బూడిద మాఫియా అని ఆరోపించారు.ఇంత జరుగుతున్న తమకు తెలియనట్లు కళ్ళు మూసుకున్న వీటీపీఎస్ అధికారులు అని వెంటనే చీఫ్ ఇంజనీర్ స్పందించాలని డిమాండ్ చేశారు.సీఈ కు ఫోన్ చేయగా కనీసం ఫోన్ ఎత్తట్లేదు అని వాపోతున్న స్థానికులు.వందలాది లారీలతో బూడిద అక్రమంగా రవాణా చేస్తూ కాసులు దండుకుంటున్నారు.వీటీపీఎస్ అధికారులే అంత చేస్తున్నారని, వారే స్వయంగా బూడిద దందా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై పూర్తి విచారణ జరిపించాలని స్థానికులు ఆందోళన నిర్వహించారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యం లో క్విజ్ పోటీలు

## గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత



**కలువాయి ఫిబ్రవరి 19 (వార్తా ప్రభ)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కలువాయి సబ్ బ్రాంచ్ చైర్మన్ జి పెంచల పుల్లయ్య ఆధ్వర్యంలో గుణాత్మ క విద్యలో భాగంగా మండల స్థాయిలో 1నుండి 5 తరగతి విద్యార్థులకు ఏడు రౌండ్ల క్విజ్ మరియు 6.7.8 విద్యార్థు లకు రాత పరీక్షలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో 17 పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ క్విజ్ పోటీలలో మండల స్థాయి ప్రథమ స్థానం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల కలువాయి వెస్ట్ ద్వితీయ స్థానము కలువాయి ఎస్సి తృతీయ స్థానము తిరుమల పాడు కొత్తూరు పాఠశాల విద్యార్థులు సాధించారు. అదేవిధంగా 6,7,8, తరగతి విద్యార్థులకు నిర్వహించిన రాత పరీక్ష నందు ప్రథమ మరియు తృతీయ స్థానాలను జడ్పీహెచ్ఎస్ చీపినాపి మరియు తృతీయ స్థానమును బివిఎన్ఆర్ జెడ్పిహెచ్ఎస్ కలువాయి పాఠశాల విద్యార్థులు సాధించారు.ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వి. విజయ్ కుమార్ మండల ద్వితీయ విద్యాశాఖ అధికారి జి శేషగిరిరావు.హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్డి అబ్బాస్ ఆలీ ఎస్.జనార్దన్ రెడ్డి రెడ్ క్రాస్ కలువాయివైస్ ప్రెసిడెంట్ కే.శ్రీనివాసులు సిహెచ్ మల్లికార్జున్ రెడ్డి డి కృష్ణయ్య పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

# నియోజకవర్గ సమస్యలపై జోనల్ కమిషనర్ తో భేటీ అయిన కాంగ్రెస్ నేత బండి రమేష్...



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 19(వార్తాప్రభ):**కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సుమారు గంటకు పైగా ఇరువురు చర్చించారు. ముఖ్యంగా జాతీయ రహదారితో పాటు స్థానిక రహదారుల పైన ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళ ఏర్పడే రద్దీ, ట్రాఫిక్ సమస్యలు, మురికి నీటిపారుదల పరిసర ప్రాంతాలు చెరువులు, కుంటల్లో దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని వాటి కట్టడికి తీసుకోవాలని చర్యలను వెంటనే చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హయాం లో సర్దార్ పటేల్ నగర్ హస్మత్ పేట లో ఏర్పాటు చేసిన మోడల్ రైతు బజార్లు నేటికీ కూడా టిఆర్ఎస్ నాయకుల కబంధహస్తాల్లో ఇరుక్కుపోయాయని వాటిని విడిపించాలని సూచించారు. కెపి హెచ్ బి లో కట్టాల్సిన వంద పడకల ఆసుపత్రి, మూసాపేట వై జంక్షన్ లో నిర్మించాల్సిన ఫ్లైఓవర్ బ్రిడ్జి, రహదారుల విస్తరణ వీధి దీపాల ఏర్పాటు త్రాగునీరు సమస్యలతో పాటు నియోజకవర్గంలో భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వాటికి నిధుల విడుదల వంటి అంశాలపై రమేష్ జోనల్ కమిషనర్ తో కూలంకషంగా చర్చించారు. అదేవిధంగా మలేషియా టౌన్షిప్ లోని సీనియర్ సిటిజన్స్ ను పక్కనే గల పార్కులో వాకింగ్ కు సైతం అనుమతించడం లేదన్న టౌన్షిప్ అసోసియేషన్ సభ్యుల ఫిర్యాదు పై జోనల్ కమిషనర్ స్పందించారు.

# ఘనంగా మారాట యోధుడు చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 19(వార్తాప్రభ):**చత్రపతి శివాజీ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ దీనబంధు కాలనీ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. బుధవారం 121 డివిజన్ అధ్యక్షులు పంతం బాలు యాదవ్ అధ్యక్షతన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ పుట్టినరోజు నాడు సెలవు దినంగా ప్రకటించాలని దానికి అనుగుణంగా హిందూ బంధువులందరూ సెలవు దినంగా ప్రకటించాలని ఈ నెంబర్ 07941055779 మిస్ కాల్ ఇవ్వాలన్నారు. ఇకముందు అయినా చత్రపతి శివాజీ యొక్క సేవలను గుర్తించి ప్రతి సంవత్సరం ఆయన జన్మదిన సందర్భంగా భారత గవర్నమెంటు శివాజీ పుట్టినరోజు నాడు సెలవుదినంగా ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమానికి డివిజన్ మాజీ అధ్యక్షులు ఎసీ రెడ్డి భూపాల్ రెడ్డి, రాష్ట్ర విశ్వకర్మ సెల్ కన్వీనర్ కాంపోజి గోవర్ధన్ చారి, ఓబీసీ నాయకులు గాంతుల పర్వతాలు యాదవ్,ఓబీసీ నాయకులు మురళి కృష్ణ,మాజీ మహిళా అధ్యక్షురాలు కమటం శ్రీలత సుధాకర్, కిరణ్ ,జీవన్ రెడ్డి, రాజు, అజయ్ కుమార్, కుంచాల రాజు, రాజా బాయ్ పవన్ కుమార్,చిన్న బాలు,బండ కుమారు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మిర్చి రైతుల గోడు కూటమి ప్రభుత్వానికి పట్టదా..?

## వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మిర్చి రైతులను ఆదుకోవటంలో కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. ఓ వైపు ధరలు పడిపోయి దిగుబడి లేక రైతన్నలు కష్టాలు పడుతుంటే.. కూటమి సర్కార్ కు చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. గత నాలుగేళ్లు లాభాలు చూసిన రైతన్నలు.. ఈ ఏడాది ధరలు పడిపోవటంతో కన్నీరుమున్నీరవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు గుంటూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప జిల్లాలలో సుమారు 1.96 లక్షల హెక్టార్లలో మిర్చి సాగైందని మల్లాది విష్ణు చెప్పారు. 11.67 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావాల్సి ఉన్నా.. తామర, జెమిని వైరస్ ల ప్రభావంతో ఈ ఏడాది దిగుబడి దారుణంగా పడిపోయి ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్లు వచ్చే పరిస్థితి కూడా లేదని వెల్లడించారు. పైగా ఆదుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుండటంతో ఎన్టీఆర్ జిల్లాలో సాగు చాలా వరకు తగ్గిపోయిందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఉదాహరణకు గతేడాది నందిగామ నియోజకవర్గంలో 8 వేల ఎకరాలలో మిర్చి సాగు చేయగా.. ఈ ఏడాది 5,374 ఎకరాలకే పరిమితం అయిందన్నారు. అలాగే జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలలోనూ గతేడాదితో పోలిస్తే మిర్చి సాగు చాలా వరకు పడిపోయిందని చెప్పారు. మరోవైపు గతంతో పోలిస్తే ఈ ఏడాది మిర్చి సాగు పెట్టుబడులు భారీగా పెరిగాయని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఎరువులు, పురుగుల మందుల ధరలు, కూలీలు, రవాణా ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయన్నారు. ఫలితంగా ఎకరాకు రూ. 1.50 లక్షల వరకు రైతన్నలు పెట్టుబడి పెట్టాల్సి వచ్చిందని.. అయితే గోరుచుట్టుపై రోకలి పోటులా ధరలు రైతన్నకు కంట తడి పెట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**జగనన్న పాలనలో రికార్డు స్థాయిలో ధరలు** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన మిర్చి రైతుకు స్వర్ణ యుగమని మల్లాది విష్ణు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధరలు లభించటంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహంతో దిగుబడులు బాగా వచ్చాయన్నారు. అప్పట్లో రైతుకు ఎకరాకు 20 క్వింటాళ్ల నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేదని.. పైగా సీజన్ కు ఐదు నుంచి ఆరు సార్లు రైతులు కోతలు కోసే వారని గుర్తు చేశారు. కానీ ఈ ఏడాది రెండు నుంచి మూడు కోతలతో సరిపెట్టుకోవాల్సి రావటం బాధాకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో క్వింటా రూ. 25 వేలు పలికిన మిర్చి ధర.. ఈ ఏడాది రూ. 13 వేలు మించి పలకకపోవటం శోచనీయమన్నారు. మరోవైపు దిగుమతి వ్యాపారులు కమీషన్ పేరుతో దండుకుంటుండటంతో రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిర్చి సహా అన్ని పంటలకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులకు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.

# సచివాలయ ఎంప్లాయిస్ క్యాలండర్ అవిష్కరణ..



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** విలేజీ, వార్డు సచివాలయం గుడివాడ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి నూతనంగా ఎన్నికైన సభ్యుల అధ్వర్యంలో 2025 క్యాలండర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని గుడివాడ రెవెన్యూ డివిజన్ అధికారి బాలసుబ్రహ్మణ్యం, డివిజనల్ పోలీసు అధికారి ధీరజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావులు అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌డిఓ, పురపాలక సంఘ కార్యాలయాలలో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలండర్‌ను ఆర్‌డిఓ బాలసుబ్రహ్మణ్యం, కమిషనర్ శ్రీనివాసరావు లు అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చాట్రగడ్డ రాజు, కార్యదర్శి జి.శంకరరావు, ట్రజరీలు పి.రవికుమార్, పి.రోజా, వైస్ ప్రెసిడెంట్‌లు కొడాలి సునీత, కె.మనోజ్ కుమార్, జి.గణేష్, జాయింట్ సెక్రటరీలు నాగరాజు, డి.బేబిదుర్గ, కె.భారతీ, కె.వినీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్‌తో భేటీ అయిన పెడన అసెంబ్లీ సమన్వయకర్త ఉప్పాల రాము



**పెడన,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పెడన అసెంబ్లీ సమన్వయకర్త ఉప్పాల హారిక రాము ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల రాజకీయ నాయకుల పనితీరు, ప్రస్తుత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నియోజకవర్గ పరిస్థితేలపై చర్చించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణ గురించి పార్టీ అధినేతను వివరించారు.

# అన్నదానం కు రు.20 వేల 166/- విరాళం





**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు పండనబోయిన తిరుమలయ్య, హైదరాబాద్ , తెలంగాణ వాస్తవ్యులు అన్నదానమునకు పది వేల నూట పదహారు రూపాయల విరాళంగా ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన, గోపి బాబు కు బుధవారం అందజేయడం జరిగింది. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది.అలాగే తెలంగాణ లోని భద్రాచలం వాస్తవ్యులు చల్ల గుళ్ల నితిన్ సాయి ధర్మ పత్ని శ్రావణి అన్నదానం కు 10 వేల రూపాయలు విరాళం గా అందజేశారు.వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

# సమిష్టికృషితో వర్సిటీ అభివృద్ధి..



**కాకినాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** సమిష్టి కృషితో జేఎన్టీయూకేను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఉపకులపతిగా నియమితులైన ప్రొ. సివిఎస్‌ఆర్ కె. ప్రసాద్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం విసి ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు. యూనివర్సిటీ అధికారులు, మాజీ ఉపకులపతులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది ఆయనకు శు భాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విసి కాన్ఫరెన్స్ హాలు నందు రిజిస్ట్రార్, ఓఎస్టి, డైరెక్టర్లు, క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులతోను, సెనేట్ హాలు నందు అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఉపకులపతిగా తనను నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్య మరియు ఐటి శాఖామంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. జెఎన్టియు-ఁకె యూనివర్సిటీకి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, 1946వ సంవత్సరంలో ఏర్పాటైన ఇంజనీరింగ్ కళాశాల ఇప్పటివరకు మెట్రో మ్యాన్ ఇ. శ్రీధరన్ వంటి మహనీయులను దేశానికి మరియు ప్రపంచానికి ఎంతోమంది మేధావులను అందించడం జరిగిందన్నారు. ఆ పేరు ప్రఖ్యాతలను కాపాడుకుంటూ మరింత ఉన్నతమైన స్థానానికి చేరుకునేలా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్రప్రదేశ్-2047 సాధనకు కృషి చేస్తూ జెఎన్టియుకె యూనివర్సిటీని అభివృద్ధిపథంలో పయనింపజేసేలా విజన్ డాక్యుమెంట్ను రూపొందించాలన్నారు. అలాగే జెఎన్టియుకె యూనివర్సిటీని ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ టాప్ 100లో ఉండేలాను, మెరుగైన ఎన్బిఏ ర్యాంకింగ్ సాధనకు కృషి చేద్దామన్నారు. యూనివర్సిటీ అభివృద్ధిలో స్వీపర్ నుండి అధ్యాపకుల వరకు కీలకపాత్ర పోషించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఇన్ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, ఓఎస్టి ప్రొ.డి. కోటేశ్వరరావు, డైరెక్టర్లు, యుసిఇకె & యుసిఇఎన్ ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, టీచింగ్ మరియ నాన్ టీచింగ్ సిబ్బంది, ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ కె. ప్రసాద్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ..

# గుడివాడలో ఎమ్మెల్యే రాము విస్తృత ప్రచారం





**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** శాసనమండలి ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీను కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు అందిస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణ -గుంటూరు జిల్లాల పట్టబద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ.. గుడివాడ పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ఎమ్మెల్యే రాము బుధవారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో లెక్చరర్లు మరియు పట్టభద్రులతో సమావేశమై.. ఆలపాటి గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.. ఆయనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఘనవిజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా అధ్యాపకులు తమ సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకురాగా.. పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపల్ అలియా బేగం, లెక్చరర్లు, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

**అమ్రిత సాయి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ నందు.. :** ఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థిగా పోటీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి ఆఖండ మెజారిటితో గెలిపించవలసిందిగా కంచికచర్ల లోని అమ్రిత సాయి కాలేజీ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకులను నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి ఏపి ఎస్‌డబ్ల్యుసి ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు లు కోరారు. తొలుత కాలేజీ అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే రావిని కళాశాల యాజమాన్యం, సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు.

# సంక్షేమమే మా ప్రధాన అజెండా - ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం నిడమర్రు పంచాయతీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ మంత్రివర్యులు విద్యావేత్త ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపే లక్ష్యంగా పట్టభద్రులను కలిసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, ఉద్యోగాల భర్తీ గురించి వివరించి కరపత్రాలను అందించారు పట్టాలు తప్పిన రాష్ట్ర అభివృద్ధిని గాడిన పెడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎన్డీఏ కూటమికే మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమము లో కూటమి నాయకులు కార్యకర్తలు యూనిట్ బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు

# హ్యాండ్ బాల్ పోటీలలో విన్నర్స్ గా కేబిఎన్ కళాశాల

● రన్నర్స్ గా నిలిచిన విజయవాడ పి బి సిద్ధార్థ కళాశాల టీం







**మైలవరం,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల హ్యాండ్ బాల్ పోటీలలో విజయవాడ కేబిఎన్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు.రన్నర్స్ గా విజయ వాడ పి.బి సిద్ధార్థ కళాశాల జట్టు నిలిచింది.ఈ పోటీలలో విజయవాడ పి బి సిద్ధార్థ కళాశాల, కేబిఎన్ కళాశాల, డి ఏ ఆర్ కాలేజ్ నూజివీడు,మైలవరం ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ కళాశాలలు లీగు దశకు చేరుకున్నాయి.లీగ్ లో అన్నీ మ్యాచ్ లు గెలిచి కేబిఎన్ కళాశాల విజయభేరి మోగించింది.వరుసగా మూడు,నాలుగు స్థానాలను మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ కళాశాల,డిఏఆర్ కాలేజ్ నూజివీడు జట్లు దక్కించుకున్నాయి.ఈ టోర్నమెంట్లో పాల్గొన్న అన్ని జట్ల నుంచి మెరుగైన క్రీడా కారులతో కృష్ణ యూనివర్సిటీ పురుషుల హ్యాండ్ బాల్ టీం ను సెలెక్ట్ చేసి వారిని ఈనెల 27 నుంచి తమిళనాడు సేలం లో పెరియార్ యూనివర్సిటీ నుంచి నిర్వహించే దక్షిణ భారత విశ్వవిద్యాలయ పోటీలకు పంపడం జరుగుతుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ మేజర్ మన్నే స్వామి తెలియజేశారు. వివిధ కళాశాల నుంచి వచ్చిన క్రీడాకారులకు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి ఆటను కొన సాగించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి కొనియాడారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచేసిన కళాశాల చీఫ్ డోనర్ డా.లకిరెడ్డి హనినిమిరెడ్డి మరియు గ్లోబల్ స్టార్ కన్సల్టెన్సీ యం డి జె.చంద్రశేఖర్ రెడ్డి క్రీడాకారుల ను అభినందించారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

# ధైర్యానికి ధీరత్వానికి మారుపేరు శివాజీ : ఆర్.కె.




**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గుడివాడ పట్టణ బిజెపి నాయకులు.. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ కోట్లాది భారతీయులకు స్ఫూర్తి మారాట యోధుడు భారతమాత ముద్దుబిడ్డ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా భవాని మాతని ఆరాధ్య దైవంగా పూజిస్తూ దేశ ప్రజలను సంతోషంగా పరిపాలించి శత్రు దేశాలను గడగడలాడించిన ఏకైక వ్యక్తి చత్రపతి శివాజీ ని అలాంటి మహానుభావుడిని స్ఫూర్తిగా తీసు కొని ప్రజలందరూ దేశానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగడాల సతీష్, శీలం శంకర్రావు, రవి, దివితేజ, బోనం గోపిక, రీటా, పండు, జ్యోతి, చరణ్, మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు పోతురాజుకు ఘన నివాళీ



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** పంచాయితీ రాజ్ ఉద్యోగుల సంఘ నాయకునిగా, పలు ప్రజా ఉద్యమాల లో చురుకుగా పాల్గొన్న చొక్కాకుల పోతు రాజు జీవితం ఆదర్శ ప్రాయమని పలువురు సిపిఎం నేతలు నివాళు లర్పించారు. స్థానిక సిపిఎం కార్యా లయం లో సిపిఎం గుడివాడ కార్యదర్శి ఆర్. సి.పి.రెడ్డి అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పార్టీ సీనియర్ నాయకులు నీలం మురళీ కృష్ణా రెడ్డి, నాయకులు సురేంద్ర, రజని, గోపాల్, వై.కోటేశ్వరరావు, పామర్రు కార్యదర్శి ఒడుగు గంగాధర్, నాయకులు, ఎం. విల్సన్, కె.నాగభూషణం, ఎం. అప్పారావు, ప్రకాష్, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# కమలాభాయ్ జ్ఞాపకార్థం అల్పహారం పంపిణి



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** బుధవారం ఫిబ్రవరి 19న ఉదయం 8 గంటలకు మన గుడివాడ అన్న క్యాంటీన్ నందు వాకర్ అసోసియేషన్ సభ్యురాలు అట్లూరి గాయత్రి గారి అమ్మగారు మోటూరి కమలా భాయ్ గారి జ్ఞాపకార్థం 350 మందికి అల్పాహారాన్ని నిరుపేదలకు అందజేశారు.ఈ కార్యక్రమమునకు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డివి సత్యనారాయణ, ట్రెజరర్ చలువది మోహన రావు, వీరశేఖర్ గారు, జిల్లా డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవరావు, మెడికల్ సూపర్వైజర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, సిహెచ్ మల్లిక్ గారు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# చిగురుపాటి విలియమ్స్ కన్నుమూత



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** పట్టణంలోని స్టేషన్ రోడ్ కు చెందిన చిగురుపాటి విలియమ్స్ బుధవారం కన్నుమూశారు. ఈ క్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పెనం నేను బాబ్జీలకు అత్యంత సన్నిహితులు విలియమ్స్.. మృతి పట్ల పిన్నమనేని బాబ్జి, వెంపటి సైమన్ లు సంతాపం తెలియజేశారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై కాకినాడ జిల్లా కలెక్టర్ సమీక్ష






**పిఠాపురం,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఈ నెల 26న జరిగే మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సామర్లకోట శ్రీ చాళుక్య కుమారరామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానాలకు దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సామర్లకోటలోని చాళుక్య కుమార భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, పిఠాపురం పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వర స్వామి దేవస్థానాలను సందర్శించారు. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా స్నాన ఘట్టం, దర్శన మార్గాలు, తాగునీరు, పారిశుధ్యం, భోజన ఏర్పాట్లు, బందోబస్తు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు ఏర్పాటు, సాధారణ ప్రజలు, విఐపిల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, బారికేడ్ల ఏర్పాటు, భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు వంటి ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయ, ధర్మదాయ శాఖ, రెవిన్యూ పోలీస్, రోడ్డు మరియు భవనాలు, ఇరిగేషన్ పురపాలక, మత్స్య, వైద్య ఆరోగ్యం, తదితర శాఖల అధికారులతో కలిసి ఆలయ ప్రదేశాలను పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామర్లకోట, పిఠాపురంలో ఉన్న ప్రసిద్ధి క్షేత్రాలైన భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, కుక్కుటేశ్వర స్వామి దేవస్థానాలకు మహాశివరాత్రి సంద ర్భంగా వచ్చే ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సామర్లకోట కుమార భీమేశ్వర స్వామి వారి దేవస్థానానికి సంబంధించి ఈ నెల 24 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు జరగనున్నాయని ఆయన తెలిపారు. దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. గత కొద్దిరోజులుగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సంఘటనల దృష్ట్యా అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. దేవాలయాల దగ్గరున్న స్నానాల ఘట్టాలు, ఇతర ప్రదేశాల్లో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్న నేప థ్యంలో భక్తులకు అవసరమైన తాగునీరు, చలువ పందిర్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీ కారణంగా ఎటువంటి తొక్కిసలాట జరగ కుండా అవసరమైన క్యూలైన్లు, బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఆలయాల్లో ఎటువంటి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏపీఈపీడీసీఎల్ అధికారులు ముందుగానే ఆలయాలను పరిశీలించి అధిక విద్యుత్ లోడ్ పడకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆలయాల వద్ద అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజిన్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. మున్సిపాలిటీ అధికారులు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణతో పాటు పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు పోలిసు అధికారులు చేపట్టాలన్నారు. ప్రధానంగా జిల్లాలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం లేదన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు, వీఐపీలు ఇతర ప్రజానీకం.. అధికారులకు సహకరించి ఆలయ నియమ నిబంధనలు తు.చా తప్పకుండా పాటించి, సమన్వయంతో వ్యవహరించాలని ఆయన తెలిపారు. ఆలయ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ డీఎల్వీ.రమేష్ బాబు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, మత్స్య శాఖ అధికారి కె.కరుణాకర్ బాబు, రోడ్డు భవనాలు శాఖ ఈఈ టి.రమేష్ కుమార్, సామర్లకోట భీమేశ్వర స్వామి దేవస్థానం ఈవో నీలకంఠం, పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం ఈవో జగన్మోహన్ శ్రీనివాస రావు, సామర్లకోట పిఠాపురం మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోలీస్ శాఖ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

● కోట రాంబాబు, కొండవీటి సునీత



**కోడూరు,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి, ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని కోరుతూ కోడూరు మండల జనసేన పార్టీ నేతలు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కోడూరు పట్టణంలోని పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు ఆధ్వర్యంలో యర్రారరెడ్డిపాలెం, ఇస్మాయిల్ బేగ్ పేట, నాయుడుపేటలోని పట్టభద్రుల ఓటర్లను కలుసుకొని ఆలపాటిని గెలిపించాలని కోరుతూ విస్తృతంగాప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీతలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నడూ చూడని అభివృద్ధి పనులు చూస్తున్నామని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు అప్పికట్ల వినోదు, కోట వేణుగోపాల్, చందు రామాంజనేయులు, కోట సురేంద్ర, కోట అనిల్, తుంగల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), విజయవాడ

I.P. No.70/2024

Between :

అద్దెపల్లి గణేష్ కుమార్ ----పిటీషనర్

తమ్మన రామతారకం మరియు 10 ఇతరులు -----ప్రతివాదులు

R11. నైమిష శ్రీనివాసరావు S/o సుబ్బారావు Prop of N.S.Textiles, Shop No.190 & 201, Whole Sale cloth & Durmeterials 1st floor, Krishnaveni cloth market, 1 town, vijayawada

పైన తెలిపిన దావాలో ప్రతివాది R11 కు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది. ది.10-03-2025 తేదీన వాయిదాకు మీరు స్వయంగా గానీ, మీ ప్రతి నిధుల ద్వారా గాని, మా వకీలు ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట ఉ॥10.30గం॥లకు హాజరు కాగలరు. లేనిచో పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయటమైనది.

**Kusetti Siva Prasad**
**Muddada Satyanarayana**
Advocates
# 3-662/10, Guest house Road, Undavalli, Guntur.
Cell No. 9885416001


## మినుముపై ఎర్రనల్లిపై జాగ్రత్తలు తీసుకోండి -వ్యవసాయ అధికారిణి రమాదేవి



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** మినుముపై ఎర్రనల్లి గుడ్లు ఏర్పడినట్లైతే వాటిని తొలగించడానికి రైతులు అన్ని చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిణి రమాదేవి తెలిపారు. బుధవారం గుడివాడ రూరల్ మండలంలోని శేరివేల్పూరు, సిద్ధాంతం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.రమాదేవి మాట్లాడుతూ మినుముపై ఎర్రనల్లి గమనించడం జరిగిందన్నారు. పొలాలల్లో ఎర్రనల్లి రసము పీల్చుటవల్ల ఆకులు ఎండిపోయినట్లు కనిపిస్తునాయన్నారు. మొక్కలపై సాలి గూడు అల్లినట్లు, నల్లి గూడు అల్లు కుంటోందన్నారు. పొలములో ఒక సుడి లాగ మొక్కలు మాడినట్లు కనిపిస్తున్నాయి. జాగ్రత్త గా గమనించినట్లయితే సూష్మమైనా ఎర్రటి నల్లులు తిరుగుతూ కనిపిస్తునయన్నారు. నల్లి ఉదృతి ఎక్కువగా ఉన్నట్లయితే ప్రోపార్ గైట్ 57% ఇసి (ఓ మైట్) మందు 2 ఎంఎల్, లీటరు నీటలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ముందుగా ఉధృతి ఉన్న చోట పిచికారీ చేయాలన్నారు. అలాగే రైతులకు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి. అనంతలక్ష్మి, వి.ఎ.ఎ దీలిప్, శేరివేల్పూరు, సిద్ధాంతం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సంసోను కుటుంబానికి న్యాయం చేయాలి-కెవిపిఎస్

● సంసోను ను పరామర్శించిన కెవిపిఎస్ నాయకులు



**మైలవరం,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే ఆ చట్టాన్ని ఉల్లంఘించి అమాయకులపై థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తు న్నారని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గుండిమెడ క్రాంతి కుమార్ అన్నారు. ఇటీవల మొరుసుమిల్లి గ్రామ శివారు ములకలపెంటలో ఒక హత్యకు సంబంధించి విచారణ పేరుతో మొరుసుమిల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు వడ్లపూడి సంసోను పై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించటంతో అస్వస్థకు గురయ్యాడు.అస్వస్థకు గురైన సంసోను, ఆయన కుటుంబాన్ని బుధవారం మొరుసుమిల్లి గ్రామానికి వెళ్లి కెవిపిఎస్ నాయకులు ఇతర ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గుండిమెడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ పోలీసులు కుల వివక్ష చూపిస్తున్నారని అందుకు నిదర్శనం దళితుడైన సంసోను అని అన్నారు.సంసోను ను పోలీసులు తీవ్రంగా కొట్టడం హేయమైన చర్య అని అన్నారు.నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసులు అగ్రకులాల వారిని ఒకరకంగా చూస్తూ దళితులను మరో రకంగా చూస్తున్నారని తెలిపారు. చివరకు ఈ హత్య కేసులో కుమారుడే తండ్రిని హత్య చేశాడని పోలీసులు అతని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచారని పేర్కొన్నారు.అయితే ఎలాంటి ఆధారాలు లేకపోయినా సంసోను ను తీసుకొచ్చి చిత్రహింసలకు గురి చేయటం తగదని, సంబంధిత అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటన జరిగి పది రోజులు దాటుతున్న పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అనుమానాస్పదంగా ఉందని అన్నారు.సంసోను కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, సంసోను కుటుంబానికి అండగా నిలవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం కుటుంబరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు మైలవరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద వెంకటేశ్వరరావు, కోట డానియల్ తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయం, లేళ్ళగరువు టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 తేది.19.02.2025.

కృష్ణాజిల్లా,గూడూరు మండలం, లేళ్ళగరువు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.03.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- నరహరిశెట్టి మానస
సర్పంచ్
లేళ్ళగరువు గ్రామ పంచాయితీ

సం/- అజయ్ కుమార్ భీమిశెట్టి
కార్యదర్శి
లేళ్ళగరువు గ్రామ పంచాయితీ


## "గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025" కు పోటెత్తిన మహిళలు

● ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్టాల్స్ మహిళలతో రద్దీ ● ఆదివారంతో ముగియనున్న గ్రామీణ భారత్ మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025

● ఇప్పటి వరకు రూ. 35 లక్షల ఆదాయం 10 వేల మంది సందర్శన. & మురారీ మోహన్ బెహ్రా, నాబార్డు డీజీఎం





**విజయవాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన "గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025" ను ఈ నెల 14 న మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రారంభించడం జరిగిందని నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ప్రదర్శన ను ఇప్పటి వరకు 10 వేల మంది సందర్శించగా వివిధ వస్తువుల కొనుగోళ్ల ద్వారా రూ. 35 లక్షల ఆదాయం వచ్చిందన్నారు.. నగర ప్రజలతోపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటైన కళాఖండాలు, వస్త్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచి నైపుణ్యం కలిగిన చేనేత మరియు హస్త కళాకారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నారన్నారు.. గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని నగర ప్రజలు మరింత ఆదరించాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఈనెల 24 (ఆదివారం) తో ముగియనున్నదని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ & కాటన్ చీరలు ఉన్నాయన్నారు. అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయ న్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై ఆప్పు పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అవసరం

● బల్లిపర్రులో జిల్లా కలెక్టర్ బాలాజీ



**పెడన,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.పెడన మండలం బల్లిపర్రు గ్రామంలో బుధవారం ఉదయం గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా శానిటేషన్ సిబ్బందికి అందించాలన్నారు. పొడి తడి చెత్తలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. రహదారులు, డ్రైన్లలో చెత్తను వేయకుండా ప్రత్యేక డస్ట్ బిన్ లలో వేసి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ బల్లిపర్రు గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కంపోస్ట్ ఎరువుగా తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించి కంపోస్ట్ ఎరువుగా మార్చాలన్నారు. అన్ని సంపద కేంద్రాలు వాడుకలో ఉండాలన్నారు. తడి పొడి చెత్తలను వేరుచేసి తడి చెత్తను ఎరువుగా మార్చి విక్రయించడం ద్వారా గ్రామపంచాయతీకి అదనపు ఆదాయం లభిస్తుందని కలెక్టర్ అన్నారు.

## దేవదాయ శాఖ షాపులకు వేలం నిర్వహణ.. ఈ.ఓ సుధాకర్



**గుడివాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణం మెయిన్ రోడ్‌లో గల దేవాదాయ శాఖ సంస్థ శ్రీ అహింసా సాంప్రదాయ సేవా ఆసుపత్రినకు చెందిన షాప్ నెం -15 -53 -2 కు మూడు సం॥ల కాల పరిమితికి టెండర్ కమ్ బహిరంగ వేలం మంగళ వారం నిర్వహించారు. ఈ క్రమంలో 11,200/-లకు హెచ్చు పాటగా వచ్చినది. ఇది గత అద్దె కంటే పెరిగిదని సత్రం కార్యనిర్వహణాధికారి వి. సుధాకర్ గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేలం ను శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానం (పెద శివాలయం) ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాల రావు పర్యవేక్షించారు.

## నదీ పరివాహక ప్రాంతాన్ని పాలకులే చెరబడుతున్నారు

● వ్యాపార కార్యకలాపాలపై న్యాయపోరాటం చేస్తాం.. ● అక్రమ కట్టడాలకు వ్యతిరేకంగా కూడా ఉద్యమ కార్యాచరణకు సిద్ధం ● జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్



**విజయవాడ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడంపై జైభీమ్ రావు భారత్ పార్టీ న్యాయపోరాటానికి దిగుతుందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్ అన్నారు. బుధవారం విజయవాడ మునిసిపల్ కమీషనర్ కు జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్, అధికార ప్రతినిధి వై కొండల రావు విజ్ఞాపన పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కృష్ణా నదీ పరివాహక ప్రాంతాన్ని పాలకులే చెరబడుతున్నారు. కంచె చేను మేసినట్లు పరమ పవిత్రమైన పద్మావతి నది ఘాట్ ను కమర్షియల్ కార్యకలాపాలకు వేదిక గా మార్చారు. రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలు, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారుల అండతో ప్రకాశం బ్యారేజ్ కి తూర్పు అభిముఖంగా ఉండే పద్మావతి ఘాట్ ను కొందరు యదేచ్ఛగా వ్యాపార కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు. కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు. పుష్కరాల సమయంలోనూ, ప్రతి ఏటా భవానీ మాలల సమయంలోనూ పవిత్ర స్నానాలను ఆచరించే పద్మావతి ఘాట్ ను హెటల్ వ్యాపార కార్యకలాపాలతోను, హెటల్ వ్యర్థాలను కృష్ణా నదిలోకి వదులుతూ నదిని అపవిత్రం చేస్తున్నారు. ఏడు సంవత్సరాల నుంచి యదేచ్ఛగా సాగుతున్న ఈ కార్యకలాపాలను కూటమి ప్రభుత్వం మరో ఐదేళ్ల పాటు పొడిగించేందుకు ప్రయత్నం చేయడం ఇప్పుడు వివాదాస్పదంగా మారుతోంది. హెటళ్ల పేరుతో పద్మావతి ఘాట్ లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడమే కాకుండా నదిలోకి కూడా యదేశ్చగా దిగుతున్నారు. పద్మావతి ఘాట్ లో ఏర్పాటు చేసిన ఈ హెటళ్ల నుంచి మెట్ల మీదుగా నదీ లోకి దిగకుండా ఎలాంటి బారికేడ్లు ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రి సమయాలలో సైతం కొందరు హెటళ్లకు వచ్చిన వారు నదిలోకి దిగుతున్న పరిస్థితి ఉంది. నదిలోపలికి, ఇసుక తిన్నెల మీదికి దిగే వారికి ఇబ్బంది లేకుండా లైట్లు కూడా ఏర్పాటు చేశారు. కొందరు యువతీ, యువకులు రాత్రి సమయాలలో ఇసుక తిన్నెల వైపునకు వెళ్లడం ప్రమాదకరంగా కూడా మారుతోంది. మహిళలు, యువతుల భద్రతకు ముప్పు వాటిల్లితే ఎవరూ బాధ్యత వహిస్తారు? ఆయన ప్రశ్నిచారు. సమాచార హక్కు చట్టం ద్వారా కొంత సమాచారం సేకరించామని, పద్మావతి ఘాట్ లో కమర్షియల్ యాక్టివిటీస్ పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని ఆ పార్టీ నాయకులు చెప్పుతున్నారు. పూర్తి ఆధారాలతో చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బెంచ్ లో ఫిర్యాదు చేయబోతున్నామని జేబీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్ మీడియా కు వెల్లడించారు. ఈ -3 హెటళ్ల కార్యకలాపాల నిమిత్తం జెఎఎయన్ సంస్థకు లీజును కొనసాగించవద్దని, ప్రస్తుత లీజును కూడా రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పద్మావతి ఘాట్ లో కమర్షియల్ యాక్టివిటీకి లీజును కొనసాగిస్తే ప్రజాందోళనలకు దిగుతామని హెచ్చరించారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ఇతర చోట్ల కూడా అక్రమ కట్టడాలకు వ్యతిరేకంగా కూడా తమ పార్టీ ఉద్యమ కార్యాచరణకు సిద్ధమౌతుందని ప్రకటించారు.

## ఏడుకొండలవాడా...

● నా కోరిక మన్నించావా స్వామీ.. ● మంత్రి సుభాష్ వీరాభిమాని మణికంఠ మొక్కు తీరింది ● సుమారు 700 కిలోమీటర్లు దూరం ..17 రోజులు పాదయాత్ర



**రామచంద్రపురం,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ఇదో ఇంట్రెస్టింగ్ స్టోరీ..మారుమూల సుందరపల్లి గ్రామం నుంచి తిరుమల తిరుపతి మధ్య జరిగిన సంఘటన. సుమారు 700 కిలోమీటర్ల దూరం..కాలి నడకన 17 రోజులు యాత్ర.. ఎట్టకేలకు ఆ వీరాభిమాని తిరుమల శ్రీవారు,ఆపద మొక్కుల వారి సన్నిధిలో తన అభిమాన నాయకుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో తిరుమలేశుని సన్నిధిలో మొక్కు చెల్లించుకుని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఏంటా విషయం అనుకుంటున్నారా. .పూర్తి వివరాల్లోకి వెళితే.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామంకు చెందిన రంకిరెడ్డి మణికంఠ గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజవర్గం నుంచి తన అభిమాన రాజకీయ నాయకుడు ( ప్రస్తుత మన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ) అత్యధిక మెజార్టీతో గెలవాలని తిరుమలేశుని మొక్కుకున్నాడు. న్యాయమైన కోరిక కోరుకున్న తన భక్తుని మొర ఆలకించిన తిరుమల వెంకటేశ్వర స్వామి తన భక్తుని కోరిక మన్నించి,కరుణించి తథాస్తు అన్నారు. ఇంకేముంది రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ద్వారా సుమారు 28 వేల ఓట్ల మెజారిటీతో వాసంశెట్టి సుభాష్ గెలుపొంది రికార్డు సృష్టించారు.తన మొక్కు కోర్కెను తీర్చిన స్వామివారి మొక్కు చెల్లించేందుకు ఫిబ్రవరి 3న మంత్రి సుభాష్ సమక్షంలో ఆంజనేయస్వామికి పూజలు చేసి సుందరపల్లి నుంచి తిరుమలకు నడక యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర 17 రోజులపాటు సాగి ఈరోజు తిరుమల చేరుకుంది.అనుకోని రీతిగా మంత్రి సుభాష్ తిరుపతి వెళ్లడం,తన వీరాభిమాని రంకిరెడ్డి మణికంఠ, వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందుకున్నారు. తన నడక యాత్ర ప్రారంభించిన మంత్రి సుభాష్ సమక్షంలోనే మొక్కు చెల్లించుకోవడంతో మణికంఠ ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మణికంఠ పాదయాత్ర పై రాష్ట్రంలో విస్తృతమైన చర్చకు దారి తీసింది. ఇలాంటి వీరాభి మానులు కూడా ఉంటారా.. అంటూ అటు రామచంద్రపురం నియోజవర్గంలోనూ,ఇటు రాష్ట్రంలోనూ చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ముక్కు చెల్లించుకున్న రంకిరెడ్డి మణికంఠ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాజకీయాల్లోకి రాకముందు నుంచే మంత్రి సుభాష్ మానవత్వంతో ఎంతో మంది నిరుపేదలకు, నిరుద్యోగులకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఆర్థికంగా ఆదుకున్నారని, అలాంటి మంచి మనసున్న మనిషి అధికారంలో ఉంటే లక్షలాది మందికి సహాయపడతారని దేవునికి మొక్కుకున్నట్టు తెలిపారు. నా కోరిక ప్రకారం మంత్రి సుభాష్ ఊహించిన దానికంటే కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలతో సంబంధం లేకుండా ఆపన్నులకు సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నారని ఆనంద వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ అభిమానిగా ఉండడం తన అదృష్టమని మణికంఠ పేర్కొన్నారు.తనపై ఇంతటి అభిమానం చూపించిన మణికంఠను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఆత్మకూరులో శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి వార్ల కళ్యాణ మహోత్సవ వేడుకలు

● 30 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ

● రాత్రి జాగరణలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు







**మంగళగిరి,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరులో వేంచేసి ఉన్న శ్రీ వీరభద్ర స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ భద్రావతి సమేత భావనాఋషి స్వామి వార్ల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా పద్మశాలీయ సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. 30 వేల మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి జాగరణలో భాగంగా ఆత్మకూరుకు చెందిన మోహన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూచిపూడి, భరతనాట్యం, కోలాట భజనలు ఆధ్యాత్మిక సంస్కృత కార్యక్రమాలతో పాటు తాటి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లైటింగ్ తో డీజే మ్యూజికల్ నైట్, డాన్స్ బేబీ డాన్స్ తదితర కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మంగళగిరి ఆత్మకూరు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలియ సంఘం, ఆలయ కమిటీ ప్రతినిధులు గద్దె రామస్వామి, తాటిపాముల గిరి, గద్దె రాజరాజేశ్వరరావు, చిల్లపల్లి రవి, బిట్రా రాజేంద్ర, గద్దె బాబు రావు, సంగెపు రామారావు, చిల్లపల్లి జగదీష్, మోరం నరసింహస్వామి, మోరం రాంబాబు, యలమద్ది రామారావు, చిల్లపల్లి బాలకృష్ణ, గండాబత్తుల రాంబాబు, గద్దె బాల మారుతీ రామ్ తదితరులు పాల్గొన్నారు

## పాతబస్తీలో శివాలయం వీధిలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్



**విజయవాడ పశ్చిమ,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు పర్యవేక్షణ లో వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సిఐ ఉమామహేశ్వర రావు మరియు ఎస్సై శ్రీధర్ వన్ టౌన్ లోని శివాలయం వీధి , కెనాల్ రోడ్డులో బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. చిరు వ్యాపారులు, దుకాణదారులు, తోపుడుబండ్లు ఆక్రమించి పెట్టిన వ్యాపార వస్తువులను రోడ్డుపై లేకుండా లోపలకి జరిపించారు. రోడ్లపై అడ్డదిడ్డంగా నిలిపి ఉన్న వాహనాలను జరిమానా విధించడం, సదరు దుకాణదారులు, వ్యాపారులను పిలిచి వారికి వన్ టౌన్ లోపల చిన్నచిన్న రోడ్లు కలిగి ఉండడం వల్ల మీ యొక్క వ్యాపారాలు మీ షాపు పరిధిలోనే పెట్టుకోవాలని, నడక దారిన వెళ్లే వారికి, ద్విచక్ర వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలిగించకూడదని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ మౌలా హెంగార్డు వరప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ప్రసాద్ వినోద్ లు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని ల్యాబ్స్ టెక్నీషియన్ల నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడు ప్రసాద్ (ప్రశాంత్ ల్యాబ్), ఉపాధ్యక్షుడు మల్లయ్య స్వామి( అమ్మా ల్యాబ్) సెక్రటరీ దార్ల వినోద్ (అపోలో ల్యాబ్) , కోశాధికారి రాజు( రాజు ల్యాబ్) ఎన్నిక తో మరి కొందరు సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పడింది. పలువురు డాక్టర్లు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188